స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

101900 సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 240 * హైదరాబాదు 13—9—1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయాపైసలు

పత్రికలలో ప్రకటనల క్రింద 62-63లో 60.27 లక్షలు వ్యయం

న్యూఢిల్లీ, సెప్టెం 12

కేంద్ర ప్రభుత్వం భారతీయ పత్రికల్లో ప్రకటనల నిమిత్తం 1962-63 లో 60.27 లక్షలు వెచ్చించింది, అంతకుక్రితం సంవత్సరం ఈవ్యయం 55.27 లక్షలుంది. దేశంలో ఉన్న అన్ని గొలుసు పత్రికలకూ ప్రకటనల క్రింద ప్రభుత్వం చెల్లించిన ధనం 24.77 లక్షలున్నట్లు సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ శ్యాంనాథ్ నేడు వెల్లడించారు. ఏ పత్రిక కెంత చెల్లించినదీ చెప్పడం మంచిది కాదని కూడా ఆయన అన్నారు.

తుది వేలం అమ్మకం

సికిందరాబాద్ కింగ్స్‌వే సమీపమున లర్టన్ హైస్కూలు ఎదుట గల 3 గోదాములు నెం: 5-1-152 మ.డి 154 వరకు 15-9-1963 ఆదివారము ఉదయం 10-00 గంటలకు వేలములో అమ్మబడును. దీనిపై నెలకు కిరాయ రు: 265/- లు వచ్చుచున్నవి. వివరములు గల కరపత్రములు పంచబడుచున్నవి. వ్యాపారస్థులకు లాభసాటిఅయినది.

యునైటెడ్ పబ్లిక్ అండ్ గవర్నమెంట్ అప్లయీస్

కు మీ రా బా ద్.

రాష్ట్రాల్లో మంత్రులసంఖ్య 18కి మించరాదని కాంగ్రెస్ అధ్యక్షుని సూచన

మంత్రులెవరెవరు పదవులనుండి వైదొలగేదీ 18 వ తేదీకి స్పష్టపడిపోగలదట

న్యూఢిల్లీ, సెప్టెం 12

కామరాజ్ పథకం దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాలలో మంత్రి వర్గాలను సాధ్యమైనంత చిన్నవిగా ఉంచడానికి కృషి చేయాలనీ ఉపమంత్రులతోసహా రాష్ట్రమంత్రిమండలుల్లో సభ్యుల సంఖ్య 18కి మించకుండా ఉంటే మంచిదనీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వ్రాసినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రాల్లో మంత్రి పదవుల నుండి వైదొలగి సంస్థాగత కృషికి సిద్ధపడే మంత్రుల జాబితా ఈ నెల 18 వ తేదీ నాటికి సిద్ధం కాగలదని కూడా భావించబడుతున్నది. సెప్టెంబరు 14న జరిగే కేంద్ర పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరయ్యేందుకు, అమరనాడు సంస్థా వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఇక్కడకు రేపు, ఎల్లుండి రాబోతున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ మంత్రి మండలులనుండి వైదొలిగే వారి పేర్లను హైకమాండుకు తెలియ బరుస్తారని కూడా తెలుస్తున్నది.

ఎ.పి.సి.సి. కార్యవర్గ సమావేశం

సంస్థ పునరుజ్జీవనానికి సూచనల పరిశీలన

హైదరాబాద్, సెప్టెం 12: కాంగ్రెసు పునరుజ్జీవనాన్ని ఉద్దేశిస్తూ ఎ.ఐ.సి.సి. పంపిన ప్రశ్నావళిని గురించి ప్రదేశ్ కాంగ్రెసు ఉపసంఘం అందజేసిన నివేదికను నేడు ప్రదేశ్ కార్యవర్గం అసంపూర్ణముగా చర్చించింది రేపుఉదయం తిరిగి కార్యవర్గం సమావేశమౌతుంది.

ప్రదేశ్ కార్యవర్గం శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ సుబ్బరాత రాజుల మృతికి దుఃఖపిల్లుతూ తీర్మానించింది. బెంగుళూరు నుండి ఢిల్లీకివెళ్ళుతూ ఇక్కడికివచ్చిన ఎ. ఐ. సి. సి. మాజీ కార్యదర్శి సాదిఖ్ లీ కూడా నేటి ఈ సమావేశానికి హాజరయ్యారు.

ప్రదేశ్ ఉపసంఘం కాంగ్రెసు సంస్థను పీడిస్తున్న అంశాలు 14 పేర్కొన్నది. వాటిలో ముఖ్యమైనవివి: ఎన్నికలద్వారానింపేపదవులసంఖ్యాధిక్యం, ఏడాది పొడవునా ఏదో రకమైన ఎన్నికలు, అంతరిక విభేదాలపై అత్యధిక ప్రచారం, సామర్థ్యంకన్న వ్యక్తులపట్ల విశ్వాసపాత్రతకు పరిగణన, లక్ష్యానికి అనువరణకు లంగరందకపోవడం, పదేపదేమారుతున్న విధానాలు.

ఈపీడలు తొలగడానికి సంస్థాగత వ్యవస్థ పునర్నిర్మాణం, నిర్వహించవలసినపనులను స్పష్టీకరిస్తూ కాంగ్రెసు కార్యాలయ వ్యవస్థల పునర్నిర్మాణం, సహకార పూర్వకంగా పనిసాగేందుకు సంస్థాగత శాసనసభా పార్టీవిభాగాల సమన్వయకృషి సూచించబడ్డాయి.

రోజూ తిరుపతిలో 300 ఖద్దరుటోపీల అమ్మకం

హైదరాబాద్, సెప్టెం 12

రాష్ట్ర ఖద్దరు గ్రామపరిశ్రమల బోర్డువారు ఇటీవల తిరుపతిలో ప్రారంభించిన అమ్మకండిపోలో ఖద్దరు టోపీల గిరాకీ అత్యధికంగా ఉన్నదట.

తిరుపతి యాత్రికులు కల్యాణకట్టలో శ్రీ వేంకటేశ్వరస్వామికి జుట్లుఇచ్చిన అనంతరం బోడితలలను కప్పుకొనేందుకు ఖద్దరుటోపీలు వాడుతున్నందున ఈ గిరాకీ హెచ్చింది. ఈ టోపీలు అర్ధరూపాయికన్న తక్కువే ఖరీదుచేస్తాయి. తిరుపతిలోనే రోజుకు 300కుపైగా ఖద్దరు టోపీలు అమ్మకమౌతున్నట్లు నేడు బోర్డు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు.

బ్రెజిల్ విప్లవం మొగ్గలోనే త్రుంచివేత

రియొడిజనేరియో, సెప్టెం 12

బ్రెజిల్ రాజధాని బ్రెజీలియాలో సాయుధ దళాల్లోని ఒకవిభాగం నేడు పలికిన విప్లవాన్ని బ్రెజీలియన్ సైనిక శాఖ అణచివేసింది.

సైనికదళంనుండి కొందరు, నౌకాదళంనుండి కొందరు ఈ విప్లవములో పాల్గొని కొంతసేపు విమానాశ్రయాన్ని టెలిఫోన్‌కంపెనీ కేంద్ర కార్యాలయాన్ని, నౌకాశ్రయాన్ని అధీనంలో ఉంచుకున్నారు.

సైన్యంలో చేరినవారు ఎన్నికయ్యే పదవులకు పోటీచేయరాదన్న సుప్రీం కోర్టు నిర్ణయానికి నిరసనగా ఈ విప్లవము జరిగింది.

గుజరాత్‌కు కొత్త నాయకుని ఎన్నిక

నాలుగైదు రోజులలో పార్టీ సమావేశం

అహ్మదాబాదు, సెప్టెం 12

కొత్త నాయకుని ఎన్నుకోడానికి గాను గుజరాత్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ వచ్చే నాలుగైదు రోజులలో సమావేశం కానున్నట్టు పార్టీ వర్గాలు భావిస్తున్నవి.

పార్టీసమావేశాల్లో మంత్రుల ప్రకటనలు

ప్రభుత్వ నిర్ణయాలుగానే పత్రికల్లో ప్రచురించకుండాచూడాలని స్పీకర్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

కాంగ్రెసుపార్లమెంటరీపార్టీసమావేశాల్లో మంత్రులు పాలసీ ప్రకటనలు ముందుగాచేయడాన్ని శ్రీనాథపాయ్ (పి.ఎస్.పి), హీరేన్ ముఖర్జీ (కమ్యూ), ఎన్ జి.రంగా స్వతంత్ర) మరికొందరు ప్రతిపక్షాలవారు నేడు ఆక్షేపిస్తూ నిర్బంధ పొదుపు పథకంలో మార్పుల్ని గురించి లంగారు కంట్రోల్ నిబంధనలనుగురించి ప్రధాని, ఆర్థికమంత్రులు పార్లమెంటరీపార్టీలో ప్రకటనలుచేయడం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమన్నారు.

తాము పాలసీ ప్రకటనలేమీ చేయలేదనీ పార్టీలో జరిగిన చర్చలదృష్ట్యా పరిశీలిస్తామన్నామనీ శ్రీ నెహ్రూ, శ్రీ టి.టి.కె.లు చెప్పారు. కానీ పత్రికలు ఒకొక్కప్పుడు పూర్తిభిన్నముగా ప్రచురిస్తుంటాయనీ పత్రికల్లో వచ్చిన వార్తలాధారం చేసుకొని పార్టీలో ముందుగా పాలసీ ప్రకటనలు చేయబడినట్లు ప్రతిపక్షాలవారు భావించరాదనీ ప్రధాని తెలిపారు.

ప్రొ॥ రంగాతానుకూడా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా ఉన్నాననీ తానెప్పుడూ పార్టీ సమావేశాలు విషయాలు పత్రికలకు ఎక్కనివ్వలేదనీ అన్నారు. శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ పత్రికల్లో పార్టీ నిర్ణయాలు ప్రచురించబడడంలో తప్పులేదన్నారు. అయితే ఆ పార్టీ నిర్ణయాలు ప్రభుత్వ నిర్ణయాలేనన్నట్లు పత్రికల్లో ప్రచురించబడకుండా చూడాలని స్పీకరు సూచించారు.

రష్యాలో 60 వేల చైనా కాందిశీకులు

ఒప్పించి స్వదేశానికితీసుకుపోవడానికి చైనా నిరాకరణ, పంపడానికి రష్యానిరాకరణ

మాస్కో, సెప్టెం 12

సోవియట్ మధ్యాసియాకు కాందిశీకులుగా వచ్చి స్థిరపడిన 60 వేలమంది చైనా వారిని తిరిగి చైనాకు పంపివేయడానికి రష్యా నిరాకరించినట్లు సోవియట్ దూర ప్రాచ్య ప్రాంతాలనుండి వచ్చిన రష్యా పౌరులవల్ల తెలుస్తున్నది. చైనాకు వెళ్ళిపోదలిచిన వారిని మాత్రం పంపివేయడానికి రష్యా సంసిద్ధత తెలిపింది.

ఇప్పుడు చైనా కాందిశీకులుంటున్న ప్రాంతానికి చైనా అధికారులను పంపి వారిని స్వదేశానికి రావలసిందిగా ఒప్పించి తీసుకుపోవచ్చునని రష్యా జారీచేసిన సూచనను చైనా నిరాకరించిందట. రష్యాకు కాందిశీకులుగా వచ్చిన చైనీయులు ముఖ్యముగా మంగోల్ ఉయ్గుమన్ వర్గాల వారని తెలుస్తున్నది

బొకారోసుగూర్చి భారతనిర్ణయం గొప్ప రాజనీతిచర్య

మద్రాసు, సెప్టెం 12

అమెరికా సహాయం ఆశించే ప్రాజెక్టుల జాబితా నుండి బొకారో ఉక్కుకర్మాగారాన్ని ఉపసంహరించడంఅద్భుతమైన రాజనీతిచర్య అనీ అమెరికాపట్ల భారతదేశం గొప్ప స్నేహభావాన్ని అవగాహన దృక్పథాన్ని చూపే తమకృషిని తేలిక పరిచిందనీ అమెరికా రాయబారి చెస్టర్ బోల్జు నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అభిప్రాయం వెల్లడించాడు.

నిన్న పార్లమెంటులో కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం బొకారోను గూర్చి చేసిన ప్రకటన చాలా సహనంతో పేతమైనదని కూడా ఆయన అన్నాడు.

బొకారో పథకం ఉపసంహరణవల్ల అమెరికా సహాయంలో తగ్గింపుఉండదనికూడా బోల్జు స్పష్టపరిచాడు.

4 కోట్లమేరకు గ్రామీణ విద్యుత్ సరఫరా పథకాలు

నాల్గో ప్రణాళికకైతయ్యారీ; మూడో ప్రణాళికాంతానికే 500 మెగావాట్ల ఉత్పత్తి; నగరంలో విద్యుత్తుకొరతలేదు: శ్రీ. జె.వి.

హైదరాబాదు, సెప్టెం 12

నాల్గో ప్రణాళికాకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 4 కోట్ల మేరకు గ్రామీణ విద్యుత్ సరఫరా పథకాలు తయారు చేయబడ్డాయనీ అమలునకు పరిశీలించబడ్డాయనీ నేడు విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 218 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నదనీ మూడో ప్రణాళికాంతానికి ఈఉత్పత్తిని 500 మెగావాట్లకు పెంచడం జరుగుతుందనీ కూడా శ్రీ జె.వి. వెల్లడించారు. ఈ లక్ష్యంసాధించడానికి ఈ సంవత్సరంలోనే హైదరాబాద్‌లో రెండుగ్యాస్ టర్బయిన్‌లు నెలకొల్పబడుతాయనీ 1965 డిసెంబరు నాటికి కొత్తగూడెం, ఎగువసీలేరు, రామగుండం విద్యుత్పథకాలద్వారా విద్యుదుత్పాదక కేంద్రాలు ఏర్పాటవుతాయనీ ఆయన చెప్పారు. కొత్తగూడెం, ఎగువసీలేరు విద్యుదుత్పాదక కేంద్రాల ద్వారా 126 మెగావాట్ల చొప్పున, రామగుండంలో 60 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కాగలదు.

దిగువసీలేరు ప్రాజక్టుక్రింద 88.94 కోట్లఖర్చుతో 600 మెగావాట్లవిద్యుదుత్పాదనకు పథకం తయారై కేంద్ర ఆమోదానికి పంపబడినట్లు కూడా శ్రీ జె.వి. నరసింగరావు ప్రకటించారు. ఈ పథకం నాల్గో ప్రణాళికలో చేపట్టబడగలదు.

ప్రస్తుతం నగరంలో విద్యుత్తుకొరత లేదనీ ఏ పరిశ్రమకుగాని ఇతర తరహా వాడకందారుకుగాని విద్యుత్తు నప్పుడు నిరాకరించబడలేదనీ బొంబాయికిచేరిన రెండుగ్యాస్ టర్బయిన్‌లు నగరానికి వచ్చి ఆనంవత్సరాంతంలోగా స్థాపించబడితే పరిస్థితి మరింత తేలిక పడుతుందనీ శ్రీ జె.వి. అన్నారు.

గుజరాత్‌లో మద్యనిషేధం నేరాలు

అహ్మదాబాదు, సెప్టెం 12

ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన మద్యనిషేధవారంలో గుజరాత్ రాష్ట్రమందు 19వందల మద్యనిషేధ నేరాలు జరిగినవి.

గుజరాత్ శాసనసభలో డిప్యూటీ హోంమంత్రి రమణిక్‌లాల్ మానేర్ ఈ సమాచారాన్ని తెలిపారు. మద్యనిషేధపు నేరాలు చేసినవారిలో 230 మంది స్త్రీలు గూడా ఉన్నారట.

మహారాష్ట్రప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానంఓటమి

బొంబాయి, సెప్టెం 12

మహారాష్ట్ర మంత్రివర్గంపై ప్రతిపక్షాలుతెచ్చినఅవిశ్వాస తీర్మానం నేడు మహారాష్ట్ర శాసన సభలో 187-86 ఓట్ల తేడాతో ఓడింపబడింది.

పి ఎస్. పి. కమ్యూనిస్టు, సోషలిస్టు పి. డబ్ల్యు. పార్టీలకు చెందిన 9 మంది ఈ అవిశ్వాస తీర్మానాన్ని తెచ్చారు. సెప్టెంబరు 2వాడు ఈ తీర్మానం పాదనకు ఆమోదించినప్పుడు ఓటు చేసినవారికన్న నేడు తీర్మానంపై అనుకూలముగా ఓటు చేసినవారి సంఖ్య తక్కువగా ఉన్నది ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు నగరంలో లేరు.

★ నేడే సాయంత్రం 3-00 గంటలకు బ్రహ్మాండమైన విడుదల ★

కథా సంగ్రహము

జ్ఞానేశ్వర్ (తెలుగు)

మహారాష్ట్ర దేశంలో అలందీ గ్రామంలో విఠల్ పంత్ అనే వేద బ్రాహ్మణుడు, భార్యను వదిలి సన్యాసించి, మరలసంసారైనాడు. 4గురు పిల్లలుకలిగారు. ఆ కుటుంబములో వారిని ఊరివారు వెలివేశారు. బిచ్చమునకు పిల్లవాడు వెళ్ళినా పిడికెడు పుట్టవు. మంచినీళ్ళే కరవయే స్థితివచ్చింది. ఆబ్రాహ్మణుడు ఊరిపెద్దలతో మొరపెట్టుకున్నాడు. క్షమకోరదన్నా దారి చూపించుమని. చేసినపాపం జన్మతోనే అంతం కావాలన్నారు వారు. చివరకు గత్యంతరము లేక ఆ తలిదండ్రులు నదిలో దూకారు.

ఆ బిడ్డలు ఊరివారి దయాదాక్షిణ్యాలకు మిగిలారు. వారికి మిగిలిందేమిటి? తండ్రి చేసిన హితబోధ తాము అందరూ కలిసి పఠించిన భగవద్గీత!

తలిదండ్రులు లేనివారని ఊరివారు చేరదీశారా?- లేదు. వాళ్ళ మూఢత్వం వాళ్ళదే. ఊరిలో అందరిలోకి సద్ధర్ముడు గంగాధరశాస్త్రి. వారికి ఒక ఉత్తరం వ్రాసి యిచ్చి పెద్ద పండిత పేరమునకు పంపించాడు. అది దేశానికంతకూ ధర్మపీఠం, అక్కడ పండితులు శాస్త్రాలు (శోధించి) తిరగేసి శుద్ధిపత్రం యిస్తే మళ్ళీ వీళ్ళ కులంలో కలుస్తారు.

పిల్లలు నడుగుట ఎండనక, వాననక. కాలినడకను, అక్కడికి చేరుకున్నారు. ఆ పండితులు శాస్త్రాలు తిరగవేసి మీ కర్మ ఇంతే అన్నారు. పిల్లలలో రెండోవాడు జ్ఞానదేవుడు వయసున చిన్న అయినా ఎదురుతిరిగాడు. "దిక్కులేనివాళ్ళను, ఆదరించేందుకు, అయ్యోపాపమని జాలి దలచేందుకు శాస్త్రం ఒప్పుకోదా? భాగవత ధర్మం రూపు మాసి పోయిందా? సృష్టిలో అందరూ సమానులు కారా? అందరిలో దైవంలేడా? అని రెట్టించాడు. ఆ పండితులు కన్ మన్నారు. దారినిపోయే దున్నపోతును రప్పించి, "యిది మనలో పాడేనా" అన్నారు. జ్ఞానదేవుడు దైవాన్ని స్మరించుకొని, తాను వేదం చెప్పుటం ప్రారంభించగా, ఆ దున్న మనుష్య వాక్కులతో అందుకున్నది.

ఆ జ్ఞానయోగి మహిమను అక్కడి పండితులు గుర్తించి, మర్యాదచేసి "మీరు పుట్టుకతోనే పవిత్రులు! మీకు శుద్ధినంస్కారమెందుకు?" అని అలా పత్రం వ్రాసిఇచ్చారు.

కాని, అలందీ గ్రామంలో మూర్ఖులు దాన్ని లక్ష్యపెట్టలేదు. కంచాల ముందు పెట్టబడ్డ పిల్లలను భోజనచేసి తరిమేశాడొక గర్విష్ఠి.

తనిమూఢత్వంమధ్య ఎలాబ్రతకడం? దీనికిఅంతేదా? అని జ్ఞానదేవుడు వాపోయాడు.

'భగవంతుడు గీతలో చెప్పిన సత్యం. దయా, ధర్మం యీ మూఢాచారాలలోపడి కానరాకపోయినాయి. భగవంతుడేమని ఉపదేశం చేసినాడో ప్రజలందరికి తెలిసేట్టు చెపితే యీ చీకటి చెదరిపోతుంది. అదే మన తండ్రిగారి తుది కోరిక అని - అన్న నివృత్తి హితోపదేశం చేయగా జ్ఞానదేవుడు తన జీవితం గీతావాణి హితబోధలు చేయుటకు భాగవత ధర్మాన్ని పునరుద్ధరించేందుకు అంకితము చేస్తానని దీక్ష పట్టాడు.

బ్రాహ్మణులు తరిమికొట్టిన యీ పిల్లలను ఒక కొండజాతివాడు ఆదరించి తనగ్రామానికి తీసుకవెళ్ళినాడు. వీళ్ళచేతి చలువను అక్కడ ఎన్నేళ్లుగానో పాడుపడవేసిన భూతాల బావి మళ్లీ వాడుకలోనికి వచ్చింది. మంచినీళ్ల బావి అయింది. అక్కడే ధర్మ ప్రచారం ప్రారంభం.

పిల్లలు పెద్దవాళ్ళు అయినారు. జ్ఞానేశ్వరుడు, తాను దేశభాషలో అందరికీ అర్థమయేంత సులభంగా, భగవద్గీతకు వ్యాఖ్యానం వ్రాసి ప్రజలందరకూ వినిపిస్తున్నాడు.

ఆయన జ్ఞానబోధ వినడానికి ప్రజ విరగబడుతూంది. ఎన్నిగ్రామాలో అలా సంచారం చేశాడు. కొందరు పెద్దలు కోరగా స్వగ్రామం చేరాడు. ఊరివారందరూ, జ్ఞానదేవుడి భక్తులైపోతే, యిక తమ ఆటలు సాగవని మునపటి మూడు లందరూ కలిసి, అక్కడ సమీపంలో ఉన్న చాంగదేవుడనే మంత్రవేత్తతో వీడి ప్రచారం వల్ల మతం, ఆచారం నాశనం: ప్రజలు భ్రష్టులు అయిపోవడం నిజం. వాడికి బుద్ధిచెప్పుమన్నారు.

చాంగదేవుడు శిష్యులను పంపి, ప్రజలను బెదరించాడు. వాళ్ళు ఎదురు తిరిగి శిష్యులను తరిమికొట్టారు. ఇది తెలిసి, చాంగదేవుడు మంత్రించి వాళ్ళను స్తంభించేట్టు చేశాడు. ప్రజలకు తమ మూలమున యిన్ని యిక్కట్లు వచ్చినవిపడా, అని జ్ఞానదేవుడు తనవారితో అగ్నిలో దగ్ధమయేందుకని ఉన్న కుటీరానికి నిప్పు అంటించాడు. మంటలు లేచినవి. కాని ఆ దివ్యతేజస్సును అగ్నిదేవుడు కబళిస్తాడా? మంటలు వాడుకుటి ఆగిపోయినవి. మంత్రం ఎచ్చిపోయింది.

వీ డోగజమంత్రగాడులాగా ఉన్నాడు. అంత పనుక్కుండాం అని చాంగదేవుడు బయలుదేరాడు; ఎలా? పెద్ద అట్టహాసంగా, పెద్దపులిమీద స్వారీచేస్తూ.

జ్ఞానదేవుడు, తన సోదరులతో సోదరితో కలసి, మదురెక్కి మాట్లాడి గోష్ఠిలో ఉండగా, యీ కబురు తెలిసింది. మనకోసం వస్తున్నవాడికి, మనం ఎదురు వెళ్ళవద్దా అనుకున్నాడు జ్ఞానదేవుడు. వీళ్ళు గోడమీద ఆకాశంలో ఎగిరి ఎదురెళ్ళారు. గోడ కదిలింది. చాంగదేవుని చేతిలో నాగపాశం మాయమైంది. గోడ క్రిందికి దిగింది., జ్ఞానదేవుణ్ణి చూడగానే, ఆ వెలుగు సోకి, చాంగదేవుని అజ్ఞానం నశించింది.

లోకంలో అజ్ఞానం నశించింది. దయాదాక్షిణ్యం ఎస్తరించినవి. భాగవత ధర్మం కార్పూర జ్యోతి అయింది. తాను తలపెట్టినది కొనసాగించి, జ్ఞానదేవుడు జీవసమాధి చేసి, పరంజ్యోతిలో లీనమైనాడు.

* * * బాక్సాఫీస్ పిక్చర్స్ రిలీజ్

సాగర్ అలంకార్

హైదరాబాదు సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

భక్తి, శక్తి, ముక్తిదాయకమైన మహత్తర చిత్రం

సరిక్రొత్త బాణీలతో సంగీతం.

అతిమాతనమైన నేపథ్య సంగీతం.

బి.యస్.యస్ కులక్కు

జ్ఞానేశ్వర్ (తెలుగు)

మాటలు: ఎన్. జగన్నాథ్, బి. శివరామ్

పాటలు: మల్లాది

సంగీతం: వేలూరి కృష్ణమూర్తి

ఇండియన్ నర్సులకు బ్రిటనులో ఉన్నత శిక్షణ

లండన్, సెప్టెం 12

ఇద్దరు భారతీయ నర్సులకు లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఉన్నత శిక్షణ ప్రారంభమైనది. వారు- మద్రాస్ ప్రభుత్వ మహిళా నర్సుల ఆస్పత్రిలో నర్సు శ్రీమతి. ప్రేమియల్స్, విక్టోరియా క్రిస్టియన్ వైద్య కళాశాలలో శిక్షణ పొందిన నర్సు అభ్యర్థిని కుమారి ఆర్. టి. జాన్.

23 దేశాల నుంచి వచ్చిన 55 నర్సులతో పాటు వీరు బ్రిటన్‌లో నర్సింగ్ విధానములను పరిచయం చేసుకుంటారు.

లండన్‌లోని పెద్ద ఆస్పత్రులను చూస్తారు. విదేశ నర్సులకు రాయల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఎప్పుడూ అవకాశం ఉంటుంది.

అయితే ఈ సంవత్సరము చాలా మంది విదేశీ నర్సులను చేర్చుకున్నారు.

ఇది వరకే శిక్షణ పొందిన వారు ఇక భారతీయ నర్సుల కోసము ప్రత్యేక శిక్షణ ఏర్పాటైనది. బెల్ ఫాస్టులోని పిల్లల ఆస్పత్రికి శ్రీమతి ప్రేమియల్స్ వెళ్తారు. ఆ తర్వాత రాయల్ మెటర్నిటీ ఆస్పత్రిలో శిక్షణ మొత్తం 10 నెలలు.

ఆర్థికశాఖఅధీనంలో మరోకొత్త విభాగం

సహకరణ విభాగం ఏర్పాటు చేస్తూ రాష్ట్రపతిఉత్తర్వు

న్యూఢిల్లీ, సెప్టెం 12

కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ అధీనంలో సహకరణ విభాగం అంటూ ఒకకొత్తవిభాగం ఏర్పాటు చేయబడినట్లు రాష్ట్రపతి ఒక ప్రకటన చేశారు. ఇది సెప్టెంబరు 1నుండి ఏర్పాటైనట్లులెక్క. ఇప్పుడు దీనిలో ఆర్థిక శాఖ క్రిందఉన్న నాల్గు విభాగాలుఅవి:

ఆర్థికవ్యవహారాలవిభాగం, వ్యయ విభాగం, ఆదాయవిభాగం, సహకరణ విభాగం.

అఘోర లక్ష్మీనరసింహ స్వామి మందిరం

భక్తులకు జీవానందస్వామివిజ్ఞప్తి

నిజామాబాద్, సెప్టెంబర్ 12

నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరు రోడ్డుపైన నిజాంసాగర్ పెద్ద కాలువ ప్రక్కన ఒక గుట్టపైన శ్రీఆనందగిరి అఘోర లక్ష్మీనరసింహ స్వామివారి మందిరము ఉన్నది. ఈమందిర పురోభివృద్ధికి శ్రీ జీవానంద స్వామి వారు దాదాపు 8సంవత్సరములనుంచి కృషి చేస్తూ ఉన్నారని తెలిసినది. భక్తుల రాక పోకలు ఈమధ్య హెచ్చినట్టు తెలియవచ్చినది. స్వామి శిలవల్లర ఒక శాలి, రోడ్డు, గుట్టపైకి వెళ్ళుటకు మెట్లనులుకూడ నిర్మించబడ్డాయి హరిద్వారంనుంచి శ్రీ అఘోర లక్ష్మీ నరసింహస్వామి విగ్రహము, కాశీ నుంచి లింగం, అయోధ్యనుంచి హనుమాండ్ల విగ్రహాలు తెచ్చిస్థాపించబడ్డాయని స్వామివారు తెలియజేస్తూ ఉన్నారు. స్వామివారి గోపురము నిర్మించుటకు పూనుకొన్నారు. యీ గోపురము సహాయార్థము ఉదారస్వభావముగలవారు సహాయం చేయాలని శ్రీ జీవానందాస్వామి కోరుతూ ఉన్నారు. గురుకులంకూడ స్థాపించిన వారిలో వీరుఒకరు ప్రస్తుతము గురుకులం అనంతగిరి పుణ్యస్థలమందు ప్రారంభించుటకు తగు కృషిచేస్తూ ఉన్నారు.

యమన్‌కు భారత సహాయం

కైరో, సెప్టెం 12

యమన్‌కు ఆర్థిక వ్యవసాయ విద్యారంగాలలో భారతదేశంతోడ్పడే విషయమై సాన్నాలో యమన్ మంత్రులతో కైరోలోని భారత రాయబారి ఆజిమ్ హుసేన్ చర్చించారు.

యమన్ రాజధాని సాన్నాకు ఈ నెల 8వ తేదీన ఆజిమ్ హుసేన్ వెళ్లారు.

సర్దార్ నగర్ విద్యార్థి సంఘ ఎన్నికలు

సర్దార్‌నగర్, సెప్టెం 12

జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల సర్దార్ నగర్‌లో 1963-64వ సంవత్సరపు విద్యార్థి సంఘ ఎన్నికలు శ్రీ [illegible] వర్మవేది ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన ఈ నెల 9వ తేదీన జరిగి ఈ దిగువ కార్యవర్గము ఎన్నుకోబడినది.

అధ్యక్షుడు:- ఆర్. సర్దార్ సింగ్
కార్యదర్శి:- ఎన్. మధుసూదన్ రెడ్డి
సహాయ కార్యదర్శి:- డి. అంజయ్య
విద్యార్థి సంఘ సలహాదారుగా శ్రీ మాధవరెడ్డి నియమించబడ్డారు. తరగతి ప్రతినిధులు కూడా ఎన్నుకో

శోభకృత్ సం॥ భాద్రపద బ॥ పంచమి రా 1-8 పునర్వసు ప 2-39 రా వ 11-4 మె: 12-41 వరకు (శాలివాహన శకము: 22-6-1865) 19-9-1963 శుక్రవారము

"ఒక్కమేనియందయుర్వీశ పంచభూతములు దశమి తేంద్రియములు మనసు బుద్ధియును బ్రధానమును గలవి వియొక్కఁ డొకటియవియె యేలయొండు సెప్ప."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19 సెప్టెంబరు 1963

శుక్రవారము

మన ఆహార సమస్యలు

—(o)—

ఇటీవల ఆహార, వ్యవసాయ శాఖను స్వీకరించిన సర్దార్ స్వరణ్ సింగ్ ఆహార సమస్యపట్ల తమ విధానాన్ని గూర్చి లోకసభలో ఒక ప్రకటన కావించినారు; ఆహార, వ్యవసాయ శాఖను స్వీకరించిన తరువాత ఆ శాఖ వ్యవహారాలను గురించి శ్రీ స్వరణ్ సింగ్ చేసిన మొట్టమొదటి ప్రకటన యిది. లోకసభలో నూతన ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన హర్షధ్వానాలను అందుకొన్నది హర్షధ్వానాలకు కారణము కేవలము వ్యక్తిగత అభిమానము, విశ్వాసమేకాదు; అందుకు ప్రధానమయిన కారణము సర్దారు స్వరణ్ సింగ్ తమ లోకసభ ప్రకటనలో తాము అనుసరించ దలచిన వాస్తవిక దృక్పథాన్ని స్పష్టము చేయడము. సరసముగా ఆహార ధాన్యాల పంపిణీ జరుగడానికి అవసరమైన చర్యలన్నిటిని వెనుక ముందు లాడకుండా తాము అమలు జరుపగలమని శ్రీ స్వరణ్ సింగ్ లోకసభ ప్రకటనలో వెల్లడి చేసినారు; ఆహార ధాన్యాల సరసమైన పంపిణీకి అవసరమైన చర్యలలో డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు గూడ చేరియున్నవను సత్యమును మనము విస్మరించరాదు. ఈ సత్యమును మధ్య దళారులయిన వ్యాపారస్తులు గూడ గమనించడము మంచిది. నేడు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆహార వ్యవసాయ శాఖ శ్రీ స్వరణ్ సింగ్‌కు అప్పగించబడటము సముచితముగాను,వివేకవంతముగాను ఉన్నదని చెప్పకతప్పదు. శ్రీ స్వరణ్ సింగ్‌కు మాటల కంటెను చేతలు యెక్కువ ప్రీతికరమైనవిఆయన ప్రధాన; ముగా కార్యవాది, కార్యదక్షుడు; అంతేగాక అన్నిటి కంటెను ముఖ్యముగా సర్దారు స్వరణ్ సింగ్ నిజాయితీపరుడు. జటిలమైన సమస్యల పరిష్కారానికి అవసరమైన పట్టు విడుపులు, సమర్థత, వాస్తవిక దృక్పథము శ్రీ స్వరణ్ సింగుకు కొల్లలుగా నున్నవని చెప్పవలెను అందువలన ఆహార వ్యవసాయ శాఖ సర్దారు స్వరణ్ సింగు యాజమాన్యమున సవ్యముగా నడువగలదని విశ్వసించుటకు మనకు బలీయమైన కారణాలు [illegible]

మన ఆహార సమస్యలో ఉత్పత్తిదారుడైన రైతు, వినిమయ దారుడైన సామాన్యుడు యిద్దరును కీలకమయిన వారు; యీ రెండు వర్గాల వారికి న్యాయముకలిగి సంతృప్తి లభించినానాడు మన ఆహార సమస్య విజయవంతముగా పరిష్కారమైనదని భావించవచ్చును. వినిమయ దారునికి, ఉత్పత్తిదారునికి యిద్దరికిని న్యాయము కలుగవలెననీ. వ్యాపారరంగములోని అసాంఘికశక్తులు కరువు పరిస్థితులను తమ స్వార్థానికి వినియోగించుకొనకుండా చూడవలెననీ లోకసభలో చేసిన ప్రకటనయందు సర్దారు స్వరణు సింగ్ స్పష్టము చేసినారు; యీ దృక్పథము ఆహార సమస్యయెడ తమ విధానమును ప్రభావితము చేయగలదని గూడ సర్దారు స్వరణు సింగ్ విశదపరచినారు. ఇది చాల సమంజసమైన, వాస్తవికమైన దృక్పథము. క్రొత్తగా ఆహార, వ్యవసాయ శాఖను స్వీకరించిన శ్రీ స్వరణుసింగు ఆహారసమస్య పరిష్కారము కొరకు సరియైన మార్గములో అడుగుపెట్టినారని చెప్పుటకు లోకసభ ప్రకటనను ఒక నిదర్శనముగా ఉదహరించవచ్చును.

పట్టణాలలో నివసించుచున్న మధ్యతరగతి, సామాన్యప్రజలకు ఆహారధాన్యాలు సక్రమముగా, శ్రీ స్వరణు సింగు మాటలలో చెప్పవలెనన్నచో "సరసముగా" పంపిణీ యగుట లేదు. అంటే ఆహారధాన్యాలను స్వయముగా కష్టపడి పండించిన రైతులు యింత విపరీతమైన ధరలకు సరుకులను అమ్ముచున్నారని అర్థము కాదు పట్టణాలలోని మధ్యతరగతి, సామాన్య ప్రజల పరిస్థితి కంటెను పల్లెలలోని రైతుల పరిస్థితి మరింత శోచనీయముగా నున్నది. రైతులకు అమ్మబోయినచో అడవి, కొనబోయినచో కొరివి. ఎంత మాత్రమును గిట్టుబాటుకాని ధరలకు రైతు తను పండించిన ధాన్యాలను అమ్ముకొనవలసి వచ్చుచున్నది. యెంత మాత్రమును సమంజసముగాని ఆకాశమును అంటుకొనేధరలకు పట్టణాలలోని ప్రజలు తమకు అవసరమైన ఆహార ధాన్యాలను కొనవలసి వచ్చుచున్నది. రైతునకు, సామాన్య వినిమయదారునికి మధ్య నిలచిన దళారులు తమకు యిష్టమైన ధరలను నిర్ణయించి దోపిడీ వ్యాపారాన్ని విచ్చలవిడిగా కొనసాగించుచున్నారు. ఇది యెంతోదారుణమయిన పరిస్థితి. ఇందువలన సమాజములోని అన్ని రంగాలయందును నిస్పృహ, అరాజకత్వము ప్రబలిపోగలదు. రైతుకు గిట్టుబాటు ధర లభ్యముకానంత వరకు మనవ్యావసాయిక పరిస్థితి బాగుపడదు; వ్యావసాయిక పరిస్థితి బాగుపడి ఉత్పత్తులు పెరుగనంత వరకు దిగుమతుల మీద ఆధారపడక తప్పదు. ఈ పరిస్థితి కొనసాగినంత కాలము మన ఆర్థిక వ్యవస్థ పటిష్ఠము గాదు. ఈ విషయము లన్నింటిని మన నూతన ఆహార వ్యవసాయ శాఖ మంత్రి గుర్తించగలరని, తగిన చర్యలను తీసుకొనగలరని ఆశించుచున్నాము.

సిరిసిల్ల గ్రంథాలయ సలహా సంఘ అధ్యక్షుని ఎన్నిక

సిరిసిల్లనగర్, సెప్టెం 12

ఈ నెల 2వతేదీన సిరిసిల్ల శాఖా గ్రంథాలయ లోశాఖా గ్రంథాలయసలహా సంఘసభ్యుల సమావేశం జరిగినది శ్రీ కె. దామోదర్ రావు [కార్యదర్శి] [illegible]

గ్రామదాన గ్రామాలకు సహాయముగా రూ. కోటి కేటాయింపు

ఢిల్లీలో వినోబాజీ జన్మదినోత్సవ సభలో శ్రీమన్నారాయణ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెం 12

దేశములో వివిధ ప్రాంతాలందలి గ్రామదాన గ్రామాలకు ఆవృత్తి ఋణాలుగా ఆర్థిక సహాయము అందజేసేదుకు కోటి రూపాయలు కేటాయించబడినట్లు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ నిన్న ఆచార్య వినోబా 68 వ జన్మదినోత్సవ సందర్భముగా ఇక్కడొక విద్యార్థి సమావేశములో ప్రసంగిస్తూ ప్రకటించారు.

కేటాయించబడిన కోటి రూపాయలలో 25 లక్షలను ఈయేడాది ఆయా రాష్ట్రాలకు పంపిణీ చేశారట. గ్రామదానోద్యమ ప్రగతిని సమీక్షించేందుకు నవంబరులో ఒక ఉన్నతస్థాయి సమావేశాన్ని ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లుకూడా శ్రీమన్నారాయణ చెప్పారు. గ్రామదానోద్యమ విస్తరణకు సర్వోదయ కార్యకర్తలు ఎదుర్కొనవలసి వస్తున్న రాజకీయపుటిబ్బందుల పరిశీలనకై ఒకరిద్దరు ప్లానింగ్ కమిషన్ సభ్యులు అవసరమైతే కొన్ని గ్రామదాన గ్రామాలకు పర్యటనకు వెళ్తారని కూడా ఆయన అన్నారు.

భూదాన గ్రామదానోద్యమాల ద్వారా ఆచార్య వినోబాభావే భూమి పంపిణీ, సహకార గ్రామ నిర్వహణ సమస్యలకు అహింసాయుత పరిష్కారము చూపించారంటూ శ్రీమన్నారాయణ ఇప్పటికి 45 లక్షల ఎకరాలు సేకరించబడి 11 లక్షల ఎకరాలు భూములేనివారికి పంపిణీ జరిగిందని పేర్కొన్నారు.

హైద్రాబాదులో

హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో ఉదయపుప్రార్థనలతో సూత్రయజ్ఞముతో నేడు వినోబా జన్మదినోత్సవము జరుపబడింది. శివరాంపల్లిలో అఖండ సూత్రయజ్ఞం సాగింది. నేటి సాయంత్రము గాంధీభవన్‌లో శ్రీ ప్రభాకర్జీ అధ్యక్షతన జరిగిన సభలో ఆచార్య భావే కృషికి ప్రశంసలు అందజేస్తూ పలువురు ప్రసంగించారు. శ్రీయుతులు కల్లూరు సుబ్బారావు, ఉమ్మెత్తల కేశవరావు, సాధుసుబ్రహ్మణ్యం, రంగారెడ్డి, సూర్యారావు, సి. వి. చారి ప్రసంగించారు.

చైనాపై టాంగనీకా ప్రతినిధి విమర్శ

నికోసియా, సెప్టెం 12

చైనా జాతి వివక్షత తత్వాన్ని ప్రదర్శిస్తున్నదని, ఆఫ్రికన్‌ల పట్ల చైనాకు విశ్వాసం తక్కువని టాంగనీకా ప్రతినిధి ఆఫ్రికా-ఆసియా సంఘటన మహాసభలో చైనాను విమర్శించాడు.

ఈ సభ రాజకీయ కమిటీ ముగ్గురు సభ్యుల ఉపసంఘాన్ని ఏర్పరచినప్పుడు దానిలో ఐక్య అరబ్ రిపబ్లిక్ టాంగనీకా, అల్జీరియాలు తీసుకోబడినారు. దీనికి చైనా ప్రతినిధి ఆక్షేపణ తెలుపుతూ ఈ ఉపసంఘంలో ఇండోనీషియా- సిలోన్‌లు తీసుకొనబడాలని కోరారు.

చెవీపూర్ సమితి గ్రామాలలో టీకాల ఉద్యమం

వరంగల్, సెప్టెం 12

చెవీపూర్ పంచాయత్ సమితిలోని 80 శాతం ప్రజలకు మశూచి టీకాలు వేయబడినవి.

యూనిట్ ఆఫీసర్ డా॥ మురళీ మోహన్ 80 మంది వాక్సినేటర్లతో ఈ సమితి అన్ని గ్రామాలు తిరిగి మశూచి టీకాలు వేశారు. సమితి అధికారులు, అనధికారులు ఈ పనిలో తోడ్పడినారు.

సక్రమముగా నిర్వహించబడుటకై స్థానిక పౌరుల ప్రత్యేక సహకారము అవసరమనియు, అందుకై నిర్మించబడిన సలహా సంఘ నియమ నిబంధనలను, ఆశయములను వివరించారు. తదనంతరం శ్రీ కె. భూమయ్య [వకీల్] ప్రముఖ సాహిత్య సేవకులు ఏకగ్రీవముగా సలహా సంఘ అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు.

తదనంతరం శాఖా గ్రంథాలయ పుస్తకములను, సరిచూచి అభిప్రాయమిచ్చుటకై సర్వ శ్రీ బుచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, రాజలింగులకు బాధ్యత నొసంగబడెను ఇంచార్జు బ్రాంచి లైబ్రేరియన్ వందన సమర్పణతో సమావేశము ముగించబడెను.

మలేసియా ఒప్పందం విభేదాలపై పరిష్కారం

సింగపూర్, సెప్టెం 12

మలేసియా ఒప్పందంలోగల కొన్ని విభేదాలపై సింగపూర్, మలయా ఒప్పందానికి వచ్చినట్లు సింగపూరు ప్రధాని లీ ప్రకటించారు.

అన్ని విషయాలు సంతృప్తికరంగా పరిష్కరించ బడ్డాయని తెలియజేస్తున్నందుకు తనకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

అల్బామా యూనివర్సిటీలో నీగ్రో విద్యార్థి చేరిక

అల్బామా, సెప్టెం 12

అల్బామా విశ్వవిద్యాలయములో ఇక నీగ్రో విద్యార్థి నిన్న ప్రవేశము పొందాడు. ఈ విద్యాలయంలో తెల్లజాతి వారికే లోగడ ప్రవేశానుమతి ఉన్న విషయం పాఠకులు ఎరిగినదే.

తోటి విద్యార్థులతో సమానముగా ఈ నీగ్రో విద్యార్థికి అవకాశాలు ఉంటాయని తెలుస్తున్నది

ఇండియాపై చైనా ప్రతినిధి విమర్శ

ఆసియా, ఆఫ్రికా సంఘటన సంస్థ సమావేశంలో

నికోసియా, సెప్టెం 12

ఆఫ్రికా, ఆసియా సంఘటన సంస్థ రచనా కమిటి అధ్యక్షుడు ఎయిర్మెన్ ఈ కమిటి సమావేశాన్ని నిన్న మధ్యలో వాయిదా వేయవలసివచ్చింది. ఈ కమిటిలోని చైనా ప్రతినిధి ఉద్రేకంలోకివచ్చి లెబనాన్ ప్రతినిధిని దూషించగా ఈ సమావేశాన్ని మధ్యలో వాయిదావేయాల్సివచ్చింది-కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై ఇండియా-చైనాలు తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా చైనా ప్రతినిధిభారత దేశాన్ని విమర్శించాడు. ఇండియా అమెరికా సామ్రాజ్యవాదుల చేతుల్లోని కీలుబొమ్మ అన్నాడు. దీనిపై రభస రేగి సమావేశం వాయిదా వేయాల్సి వచ్చింది.

విజయవాడలో తిరుపతి దేవస్థాన సమాచార కేంద్రం

విజయవాడ, సెప్టెం 12

గతవారం హనుమానులుపేటలో తిరుమలై తిరుపతి సమాచార కేంద్రం ఏర్పరచబడినది. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరుని పూజాదికములు జరిగాయి. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రానందున రాష్ట్ర శాసనమండలి డిప్యూటి చైర్‌మెన్ జి. ఎస్. రాజు ఈ కేంద్రమును ప్రారంభించారు.

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సభలు

హైద్రాబాదు, సెప్టెం 12

అఖిలభారత మద్యనిషేధ కార్యకర్తల సభలు హైద్రాబాదులో డిసెంబర్ 21,22 తేదీలలో జరుగుతవి. వీటికి శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షత వహిస్తారు.

భారతీయ జనసంఘ ఉద్యమం

పన్నుల భారం, బంగారు కంట్రోలు నిబంధనలు, నిర్బంధ డిపాజిటు స్కీముకు వ్యతిరేకంగా

వరంగల్, సెప్టెం 12

భారీ పన్నులు, బంగారు కంట్రోలు ఉత్తర్వు నిర్బంధ డిపాజిట్ స్కీముకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సంఘటితపరచేందుకు భారతీయ జనసంఘం దేశ వ్యాప్తంగా లక్ష సభలు జరుపగలదని రాష్ట్ర జనసంఘ నాయకుడు శ్రీ గోపాల్ రావు ఠాకుర్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

రాష్ట్రీయ జనసంఘం ఈ నెల 9 మరియు 16 తేదీలలో కర్నూలులో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో సత్యాగ్రహ కార్యక్రమాన్ని రూపొందిస్తుంది. ప్రభుత్వం నిర్బంధ డిపాజిటు పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు వర్తింపచేయరాదని ఆ విధంగా జరుగనిచో ఈ సత్యాగ్రహ కార్యక్రమం తలపెట్టబడగలదని అన్నారు. జనసంఘం నవంబర్ 14 వ తేదీన చైనా దురాక్రమణ దారులనుండి భారత భూభాగ విముక్తికై పట్టుదల వహించాలని ప్రజలకు ప్రబోధించే కార్యక్రమాన్ని చేపట్టుతుంది.

కామరాజ్ ప్లాను ప్రజలకు మధ్యపరచేదని, బూటకమైనదని, కాంగ్రెస్ పార్టీ కోల్పోయిన ప్రతిష్టను పెంచుకోవడానికి చేపట్టబడుతున్నదని వీరు విమర్శించారు.

సంగారెడ్డి భూమితనఖా సహకార సంఘ సమావేశం

(గోలకొండపత్రిక విలేఖరి)

సంగారెడ్డి, సెప్టెం 12

ప్రాథమిక భూమితనఖా సహకార సంఘ లిమిటెడ్ సంగారెడ్డి ఎనిమిదవ మహాసభ సమావేశము ఈ నెల 10వ తేదీ శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినది. వార్షిక నివేదికను కార్యదర్శి చదివి వినిపించారు.

1961-62 లాభము ఆడిటు సర్టిఫికెటు ప్రకారము రూ 1892-54 న.పై. నికర లాభము మరియు వ్యయ పట్టీకను ప్రవేశపెట్టబడినది.

వాటాదారులు ఋణమునకు దరఖాస్తులు పెట్టుకోవటానికి సిఫార్సులకయి చాలా యిబ్బందులు కలుగుచున్నవి. సకాలములో డబ్బు దొరకుట లేదు. మా వాటా డబ్బు మాకు తిరిగి యివ్వవని అధ్యక్షునకు దరఖాస్తు యిచ్చినారు.

కాశ్మీరు సమస్యపై పాకిస్తాన్ పైఖరి త్వరలో వెల్లడికాగలదని భూటో ప్రకటన

రావల్పిండి, సెప్టెంబర్ 12

కాశ్మీర్ సమస్యపై తమ దేశము అనుసరించే వైఖరి త్వరలో వెల్లడికానున్నట్టు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భూటో నిన్న ఇక్కడ విలేఖరుతో అన్నారు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరు కానున్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి శ్రీ భూటో నాయకత్వము వహిస్తున్నారు.

అస్సాం, త్రిపురనుండి భారతీయ ముస్లింలను ఇండియా తొలిగించినట్టు పాకిస్తాన్ పేర్కొంటున్న విషయాన్ని జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారా అన్ని ప్రశ్నించగా దాని వల్ల ఏదైన లాభము చేకూరగలదని తాను భావించడం లేదని శ్రీ భూటో చెప్పారు.

ఈ సమస్యను తన ప్రభుత్వం ఇండియాతో ముఖాముఖిగా చర్చిస్తున్నదని ఆయన అన్నారు.

ఆఫ్రికా, ఆసియా దేశాల సముచితమైన కోరిక లన్నింటినీ జనరల్ అసెంబ్లీలో పాకిస్తాన్ బలపరుస్తుందనీ ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రవేశముపై "వాస్తవిక వైఖరిని" అవలంబించనున్నట్టు శ్రీ భూటో తెలిపారు.

అందోలులో గణపతి ఉత్సవాలు

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, సెప్టెం 12

అందోలు గ్రామములో గత నెల 23 నుండి యీనెల మొదటితేదీ వరకు అతివైభవంగా శ్రీగణపతి నవరాత్రోత్సవము శ్రీ రంగనాథ సరస్వతీ సదనంలో జరిగినది. ప్రారంభోత్సవము శ్రీ నరసింహ్మగౌడు పురపాలకసంఘ ఉపాధ్యక్షులు చేసిరి.

రాత్రి శమంతకమణి వృత్తాంతము శ్రీ చిదిరె లక్ష్మణశాస్త్రి పురాణకాలక్షేపము జరిపిరి. ప్రతినిత్యము అజ్జమర్రి రామాచార్యులు ప్రహ్లాద చరిత్ర, శ్రీ డి. వెంకటేశ్వర్లు గణేష జననము, శ్రీ చాగంటి సుబ్బారావు భగవద్గీతా మరియు అవతార మహోత్సవాలు గురించి వివరించారు. గణపతి ఊరేగింపు తీశారు.

రాత్రి 10 గంటల నుండి 2 గంటల వరకు ఆడది, మానవుడు, రోగంలేని మందు మొదలగు నాటకములు ప్రదర్శించబడినవి. మెదకుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుమరియుసమితి అధ్యక్షులైన శ్రీ యస్. లక్ష్మారెడ్డి ఈ సభకు అధ్యక్షతవహించి బాలబాలికలకొరకయి నిర్వహింపబడిన ఆటల పాటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చారు.

ఉత్తర బోర్నియో, సారావాక్‌ల నిర్ణయం

మలేసియాలో చేరడానికి

న్యూయార్కు, సెప్టెం 12

ఉత్తర బోర్నియో మరియు సారావాకు ప్రజలలో అధిక సంఖ్యాకులు మలేసియాలో చేరడానికి అనుకూలముగా ఉన్నారని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంటు నియమించిన తొమ్మిది మంది సభ్యుల బృందము ధృవీకరించినదని తెలుస్తున్నది.

ఆర్థిక ప్రణాళికా రచనలో కుటుంబ నియంత్రణ

అత్యంత ప్రధానమని శ్రీమతి సుశీలానయ్యర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఇక్కడ కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డా॥ సుశీలానయ్యర్ కుటుంబ నియంత్రణపై ఏర్పాటైన శిబిరానికి ఇటీవల ప్రారంభోత్సవము జరుపుతూ భారత దేశములో మొత్తము ఆర్థిక ప్రణాళికా రచనలో కుటుంబ నియంత్రణ అత్యంత ప్రధాన విషయమనీ మన జీవిత కాలములో ఇప్పటి కంటె మెరుగైన జీవన పరిస్థితులు చూచే భాగ్యం కలగాలంటే సాధ్యమైన తక్కువ శీఘ్రంగా జనాభా పెరుగుదల అరికట్టాలనీ, జనాల రేటు సగానికి సగము తగ్గేలా చూడాలనే లక్ష్యము సాధ్యమైన తక్కువ వ్యవధిలో సాధించవలసి ఉన్నదనీ అన్నారు.

కుటుంబ నియంత్రణ కృషి తీవ్రతరం చెయ్యడానికిగాను డా॥ సుశీలా నయ్యర్ ఆరు అంశాలతో కూడిన ఒక కార్యక్రమము సూచించారు. గ్రామ, బ్లాకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కుటుంబనియంత్రణ సంస్థలను పటిష్టపరచము చెయ్యవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతూ శ్రీమతి నయ్యర్ జీవితముమీద పూర్తి కాలము పనిచేసే సిబ్బందిని పెంచవలసిన అవసరాన్ని గురించి, తమకులంవారికి నచ్చచెప్పగల సంఘ సేవకులలో కొంతమంది వలంటీర్లుగా చేర్చుకోవడము గురించి ప్రత్యేకముగా వివరించారు. కుటుంబ నియంత్రణ సిబ్బంది శిక్షణకు అత్యధిక శ్రద్ధ వహించవలసి ఉన్నదనీ ఇటువంటి కార్యక్రమాల అమలుకు అవి ఎంత వరకు అమలు జరిగిందీ సమీక్షించడానికి ఎంతో అవసరమైన జనన మరణాల వివరాల సేకరణ ఇంకా మెరుగ్గా జరగవలసి ఉన్నదనీ శ్రీమతి నయ్యర్ అన్నారు.

వేములవాడ సమితి ఉపాధ్యాయుల "నిరసన దినము"

వేములవాడ, సెప్టెం 12

పంచాయతీ సమితి వేములవాడ అధికారులు జూన్ 1963 మాసము వేతనములు ఇవ్వనందున నిర్లక్ష్యవైఖరికి సమితిలోని ఉపాధ్యాయులందరినే 8వ సెప్టెంబర్ 1963 "నిరసన దినం", జరుపబడినది. ఈ సందర్భంలో విద్యాశాఖాధికారులు సమితి జనరల్ ఫండ్స్ నుండి ప్రస్తుతము ఉపాధ్యాయుల వేతనములు చెల్లించవలసిందిగా తెలిసిరి. కాని సమితి అధికారులు వేతనములు ఇవ్వ నిరాకరించిరి.

ఈ సందర్భంలో సమితి ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశము, సెప్టెంబర్ 63 మాసారము వరకు వేతనములు ఇవ్వవలసినదిగా కోరుతూ, లేనిచో చట్టసమ్మతమైన కార్యక్రమం జరుపుటకై నిశ్చయించినది.

దాదాపు వంద మంది ఉపాధ్యాయులునల్ల బ్యాడ్జీలు ధరించి 'నిరసన' తెలుపుగూ నిశ్శబ్దముగా ఊరేగింపు తీశారు.

లేఖిణి

రక్షణనిధి వసూళ్ళ దుర్వినియోగం

ఆర్యా!

వరంగల్ తాలూకాలోని రాయపర్తి గ్రామములో సుమారు 8,600/. రూపాయలు జాతీయరక్షణ నిధి గ్రామపంచాయతీ సిర్పంచ్ (పంచాయతి కమిటీ రక్షణ కమిటీ సభ్యులు)(శ్రీ ఆకులనరసయ్య (సమితి రక్షణకమిటీ సభ్యులు) శ్రీ కుందూరు వెంకటరెడ్డి, (పంచాయతీ సభ్యులు) శ్రీ కుందూరు కిష్టారెడ్డి, శ్రీ యం. వి. రామారావు వసూలుచేసి రెండు వేల రూపాయలు జాతీయరక్షణబ్యాంకుకు పంపిమిగతా రూపాయలను యింత వరకుపంపలేదు. అట్టి రూపాయలు అయిదుగురు వ్యక్తులు తమస్వార్థాలకు ఉపయోగించుకున్నట్లు తెలిసినది.

ఆగస్టు 21వ తేదీన భారతీయ జనసంఘ ప్రతినిధి వర్గ సభ్యులు శ్రీయుతులు బి. రాజయ్య, వి. సత్యనారాయణ, వి. రామారావు, శ్రీ యం. లక్ష్మణరావును మిగతా రక్షణ నిధిని రక్షణ బ్యాంకుకు పంప వలసినదని కోరగా మీప్రతినిధి వర్గసభ్యులే రక్షణ నిధి యివ్వలేదని, మీకు మమ్ముల అడిగే అధికారములేదనిరి. అట్టిరూపాయలనుతమఇష్టముఉన్నటులఉపయోగించుకోగలమని మాప్రతినిధివర్గము కోర్కెను తిరస్కరించిరి.

ప్రజలు చమటోడ్చి తిండిధాన్యములను అమ్మి యిచ్చినటువంటి రక్షణ నిధిని కొందరు వ్యక్తులు తమ స్వార్థాలకు ఉపయోగించుకోవటము చాల విచారకరము.కావున యిట్టి ప్రబుద్ధులపై ప్రభుత్వము, జిల్లాఅధికారులు తగు చర్య గైకొనగలరని మనవి.

ఇట్లు
బొమ్మెరభాజయ్య (భారతీయ జనసంఘ మండలి కార్యదర్శి), వనపర్తి సత్యనారాయణ (జనసంఘ స్థానిక సమితి సభ్యులు), వనురామారావు (జనసంఘ స్థానిక సమితి సభ్యులు) రాయపర్తి.

దలైలామా, టిబెట్ ప్రజల తీవ్రఆందోళన

బౌద్ధుల సమస్యను శాంతియుతంగా పరిష్కరించ వలసిందిగా నిక్సన్ ప్రెసిడెంట్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెం 12

దక్షిణ వియత్నాంలో బౌద్ధులపట్ల అనుసరిస్తున్న వైఖరికి దలైలామా మరియు టిబెట్ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ, దలైలామాకు మత వ్యవహారాల ప్రతినిధి అయిన ఒకరు నిన్న పేర్కొన్నారు.

తన తీవ్రవిచారాన్ని వ్యక్తపరుస్తూ శాంతియుత పద్ధతులద్వారా స్వయమే ఆసమస్యను పరిష్కరించాలనిరోరుమాదలైలామా ప్రెసిడెంట్ డియమ్‌కు వ్యక్తిగతంగా ఒక సందేశం పంపారనీ ఆ ప్రతినిధి తెల్పారు.

నల్లగొండలో సర్వోదయ పర్వము

హైద్రాబాద్, సెప్టెం 12

నల్లగొండ పట్టణములో వినోబా జయంతి ఈ నెల 11 నుంచి గాంధీ జయంతి వరకు సర్వోదయ పర్వము నడుపుటకు పురప్రముఖులతో ఒక సమితి ఎన్నుకోబడినది. దానిలోజిల్లా, పట్టణ కాంగ్ర

మహబూబ్ నగర్ జిల్లా వార్తలు

పూటుకూరులో ప్రసూతిశాల ఆవశ్యకత

మహబూబునగర్, సెప్టెం 12 (గోలకొండ పత్రిక విలేకరి)

పూటుకూరుప్రజలు తమగ్రామములో ప్రసూతిశాల కావలెనని కనీసం మూడు సంవత్సరములనుండి పై అధికారులకు వినతి పత్రములు పెట్టుకున్నను యింతవరకు ప్రసూతిశాల ఏర్పాటు కాకపోవటంవల్ల ఎన్నియో యిబ్బందులకు గురిఅయి నష్టపడుచున్నారు. ఇట్టి గ్రామం పట్టణరూపములో ఉన్నది; కనీసం ముప్పయి గ్రామాలకు కేంద్రముగా ఉన్నది. ఇక్కడి ప్రజలు ప్రసూతిశాల ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం తగుచర్య తీసుకొనవలయునని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఈ గ్రామములో విద్యుచ్ఛక్తి కొరకు ప్రభుత్వం ద్వారా పోలు స్థాపించికనీసము నాల్గుమాసములు కావచ్చుచున్నది. కాని పని ఆరంభం కానందులకు ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. పైఅధికారులు వెంటనే యిట్టివిషయంలో తగుచర్య తీసుకొనవలయునని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామ స్వరాజ్య సంఘాలు

కల్వకుర్తి సమితిలో గ్రామ స్వరాజ్య సంఘం స్థాపించబడినవి. ఈక్రిందివారిని ఎన్నుకోనైనది; శ్రీ సురభిశర్మ అధ్యక్షులుగా, శ్రీ గోపాల్ రెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ యం. లింగారెడ్డి కార్యదర్శిగా, మరియు: సభ్యులు శ్రీయుతులు నర్సింహదాస్, మోహన్ రెడ్డి, ఇమామ్‌ఖాన్.

నాగర్ కర్నూలువిద్యార్థి సంఘ ఎన్నికలు

నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగి ఈ క్రిందివారిని ఎన్నుకోనైనది;

అధ్యక్షులు శ్రీ జి. రామ్‌రెడ్డి-విద్యార్థి, కార్యదర్శి శ్రీ బాల్ రెడ్డి, ఉప కార్యదర్శి శ్రీమహ్మద్ అబ్దుల్ హకీం.

దంపుడు బియ్యం సహకార సంఘం ఎన్నికలు

మహబూబునగరంలో దంపుడు బియ్యం సహకార సంఘ ఎన్నికలు జరిగి ఈదిగువ కార్యవర్గము ఎన్నుకోబడినట్లు ప్రకటించనైనది.

అధ్యక్షులు: శ్రీ ఏగూరు చిన్నప్ప, ఉపాధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణ, కార్యదర్శి, శ్రీ యస్. చంద్రయ్య, కోశాధికారి శ్రీ డి. విఠలయ్య, సభ్యులుగా శ్రీయుతులు యస్. బాల్ రాం, ఖండె రామయ్యగుప్త, కంది బాల్ కిష్టయ్య, జి. పుల్లయ్య, పి. కొండారెడ్డి, కనికె బుచ్చన్న.

ఉర్దు తరగతులు

పన్నవాడ, కాటిపర్తి, కరుపెన గ్రామపాఠశాలలలో ఉర్దుతరగతుల ప్రారంభించుటకు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తుంది.

హైద్రాబాద్ నుండి రాయచూరుకు డీలక్సు బస్సు అవసరము

హైద్రాబాద్ నుండి మహబూబు నగరంమీద రాయచూరు వరకు ఒక డీలక్సుబస్సు నడుపుట ఆవసరమని యీ జిల్లా ప్రజలు భావించుచున్నారు. ఇట్టి విషయం ఆర్.టి.సి, అధికారులు గమనించి తగు చర్య తీసుకొనగలరని కోరుతున్నారు.

జానంపేటలో ఆర్. టి. సి. షెడ్ అవసరము

జానంపేట గ్రామం మహబూబు నగరం జిల్లానుండి కొత్తకోట, వనపర్తి రోడ్డుపైన ఉన్నది. ఇట్టిగ్రామ జనాభా 25వందలేకాక 10గ్రామాలకు కేంద్రముగా ఉన్నది, ఆర్. టి.సి.వారు ప్రయాణీకుల సౌకర్యార్థము షెడ్డునిర్మించక లేకపోవడం వల్లఎన్నియో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కాబట్టి ఆర్. టి.సి. అధికారులు యిట్టి విషయం గమనించి వెంటనే యిక్కడ షెడ్డును నిర్మించవలయునని కోరుచున్నారు.

జానంపేటలో దొంగతనం

జానంపేట గ్రామంలో గతనెల ఆఖరివారంలో కొందరు దొంగలు రాత్రిసమయంలో అబ్దుల్ అజీజు హోటల్‌లో ప్రవేశించి కొంత నగదు డబ్బు, వెండి, బంగారం దొంగలించి పారిపోయినారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేవల్లి సమితిలో 25 వేల తకావి పంపిణీ

రేవల్లి సమితిలో రైతుల సౌకర్యార్థం 25 వేల తకావి అప్పుల పంపిణీ జరిగినట్లు తెలియవచ్చినది. ఈసమితిలో సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలు త్వరితముగా జరుగుచున్నవనికూడ తెలిసినది.

బిజినేపల్లి పయిలెట్ ప్రాజెక్టు పథకం

నాగర్ కర్నూల్ తాలూకాలో గల బిజినేపల్లి పంచాయతీసమితిలో రేవల్లి పంచాయతీ సమితిలో పైలట్ ప్రాజెక్టు స్కీము క్రింద సమష్టి వ్యవసాయ సహకార సంఘాలు 12స్థాపించబడినవి. బిజినేపల్లి జిల్లాకు లోముమ్మాయపల్లె, శాయినిపల్లె, గోరిట, పుల్లగిరి, మారెపల్లి, మరికల్ ఆమంచ మొదలగు గ్రామాలు,

రేవల్లి బ్లాక్

రేవల్లి బ్లాక్‌లో తలపనూరు, కాటిపర్తి, గోపాల్ పేట, పుల్కపాడు, పెద్దపల్లి అయిదు గ్రామాలలో ఈసంఘాలను స్థాపించినారు, దాదాపు 180మంది సభ్యులు సమష్టిగా పదిహేను వందల ఎకరముల భూమిని సాగుబడికై వినియోగించుచున్నారు. రైతులు కొందరు వ్యవసాయ పరికరాలు,ఎద్దులను, కొంత భూమిని ఈసంఘాలకు సమర్పించి వీటి అభివృద్ధికై తోడ్పడుచున్నట్లు తెలిసినది. ప్రస్తుతము ఈసంఘాల నిర్వహణకై కార్యక్రమ ప్రణాళికలు రూపొందించబడినవి. సభ్యుల యొక్క కుటుంబాలనుసర్వేచేశారు ఈసంఘాల ప్రాథమిక ఖర్చులకై బిజినెపల్లి, రేవల్లి బ్లాక్‌ల డెవలప్ మెంటు అధికార్లు కొంతనిధిని కేటాయించినట్లు తెలిసినది. ఇతర అభివృద్ధి సంస్థలనుండి కూడా వీటికి ఆర్థిక సహకారము లభించుచున్నది. అధికోత్పత్తికై కృషి చేయుటకు ఈవ్యవసాయ సంఘాలకు సకాలములో ప్రభుత్వము నుండి ఆర్థికసహకారము లభించక పైలట్ ప్రాజక్టు అధికారికి, సంఘాల నిర్వాహకులకు ఇబ్బందికలుగుచున్నదని తెలిసినది. ఆంధ్ర ప్రదేశ్ మొత్తములో మహబూబు నగరం జిల్లా సమష్టి వ్యవసాయ సహకార సంఘాలకు వాటి నిర్వహణకు మొదటి శ్రేణికి చెందినట్లు ఈ మధ్య వారంరోజుల క్రింద రేడియోలో ప్రసారం చేయబడినది.

బిజనపల్లి పంచాయత్ కమిటి అశ్రద్ధ

అభివృద్ధి బ్లాక్ కేంద్రస్థానమైన బిజినేపల్లి గ్రామములో దాదాపు ఒక సంవత్సరమునుండి ముఖ్య వీధులలో విద్యుచ్ఛక్తి లేనందున రాత్రులందు ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. గ్రామములో వీధులగుండా స్తంభాలు తీగెలు బల్బులు వేయబడినవి. కాని విద్యుచ్ఛక్తి సప్లయి మాత్రము లేదు. గృహాలలోమాత్రము విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా సాగుచున్నది. దీనికి కారణము బిజినేపల్లి గ్రామ పంచాయతీ కమిటి వారు. విద్యుచ్ఛక్తిశాఖ వారికి ఇవ్వవలసిన పన్ను ఇవ్వలేదని తెలిసినది. ఈ గ్రామ పంచాయత్ కమిటివారి అశ్రద్ధయే దీనికి కారణము. పరిశుభ్రత రోడ్ల నిర్మాణము సక్రమంగా లేదు. ఇట్టి విషయంపై అధికారులు తగు శ్రద్ధ వహించ వలయునని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

భూదానము-భూముల పంపకము

గతనెల ఆగస్టు మాసమునందు మహబూబు నగరము జిల్లాలో భూదానము భూముల పంపకము జరిగినది. జిల్లా కలెక్టర్ యీకార్యక్రమాన్ని నడుపుటకు ప్రత్యేకంగా అన్ని తహసీలు కార్యాలయాలకు ఆదేశములు పంపియుండిరి. భూదాన సమితినుంచి ప్రతి తహశీలుకు తేదీల వరుస కార్యక్రమము ఇవ్వబడియుండెను. 11వ ఆగస్టు 1968నుంచి ప్రారంభమైన యీ కార్యక్రమము 24, ఆగస్టు వరకు ముగిసినది. పాదునగరము, నాగర్ కర్నూల్, అచ్చంపేట మరియు వనపర్తి తహశీల్లకు వెళ్ళడము తటస్థించినది. అధిక వర్షములవల్ల రాక, పోకలు ఆగిపోవుటచే కొల్లాపురము తహశీలుకు వెళ్ళడానికి వీలుకాలేదు. అయినప్పటికి ఆతాలూకా గ్రామాల కొంత భూమి, పంపకములోకి వచ్చినది. నాగర్ కర్నూల్ తహశీలులో రికార్డు పూర్తిగా సిద్ధమైయున్నది. ఆతహశీలులో 2,60, యకరములు లభ్యమైనది. దాదాపు అక్కడి భూమిఅంతటను పంపకమునకువచ్చినది. మిగతా తాలుకాలలో తహశీలు అచ్చంపేట200, వనపర్తి 207, కొల్లాపురము 234, పాదునగరము 100 ఎకరాలు పంపిణీ జరిగినది.

ఈకార్యక్రమములో శ్రీబాల్ చంద్ శ్రీనివాసరావు, శ్రీ జి. వి. సుబ్బారావులు సహకరించిరి; వనపర్తి తహశీలులో మిగిలియున్న భూమిని గాంధి జయంతి 2వ అక్టోబర్ వరకు పూర్తిచేయుటకు స్థానిక ప్రముఖులు వాగ్దానము చేసిరి. సెప్టెంబర్ నెలలో మఖ్తల్, కొడంగల్, మహబూబు నగరము, గద్వాల, అలంపూర్ మరియు ఆత్మకూర్ తహశీళ్ళలో కార్యక్రమము యేర్పాటై యున్నది.

మహబూబునగరము జిల్లాలో పంపకానికి మిగిలియున్న భూమి ఇప్పటికి పదివేల యకరములవరకు గలదని కలెక్టర్ కార్యాలయము రిపోర్టు ద్వారా తెలియుచున్నది.

మహబూబునగరము తహశీలులో శ్రీ యల్. శ్రీనివాసరావు, రంగయ్యలు పనిచేయుచున్నారు, వనపర్తి తహశీలులో రికార్డు చక్కగా సిద్ధముచేయబడినది. ఇతర తహశీళ్ళనుంచి రికార్డు సమకూర్చి క్రమముగ ఉంచుటకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

హైద్రాబాదు ఖాదీ సమితి వారిని భూముల పంపిణీ కార్యక్రమము ఖర్చులకు సహాయము కోరగా రెండువందల రూపాయలు సహాయము చేసిరి. గాంధి జయంతి వరకు యీ కార్యక్రమములో చాలా భాగము పూర్తియగునని ఆశించబడుచున్నది.

సంగీత నాటక అకాడమిదృష్టిలోపడవలసిన

అమెరికాలోని 5 వేల లోకోపకారసంస్థల కృషి తీరు

నాటకాలు, సంగీత రూపకాలు, పాటకచేరీలు, నృత్యం, కళాప్రదర్శనలవంటి వాటిలోఈనాడు అమెరికాలో అనేకమంది పాల్గొంటున్నారు. అమెరికన్లలో పిటిపట్ల ఆసక్తి కలవారిసంఖ్యకూడా బాగా హెచ్చింది. 1961 లో సింఫనీ కచేరీలకువెళ్ళిన అమెరికన్లసంఖ్య కోటి 10 లక్షలదాకా ఉన్నట్టు అంచనా వేశారు. ఈనాడు అమెరికాలో 5,000 దాకా నాటక సమాజాలున్నవి. 1,200 దాకా సింఫనీ వాద్య సమ్మేళనాలున్నవి సగటున రోజుకి 20 దాకా కచేరీలు జరుగుతున్నవి. సంగీత రుపకాలాడే సమాజాలు, బాలే నృత్యబృందాలు వందలాదిగా ఉన్నవి. ఇవిగాక వేలాదికళాశాల, క్లబ్బు, చర్చిల తాలూకు నాటక, సంగీత సమాజాలున్నవి. వీరు అప్పుడప్పుడు కార్యక్రమాలిస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలలో సంగీత సమాజాలు. పుణ్యకథా కాలక్షేప సమాజాలున్నవి.

ఈనాడునాటక కళ ఎక్కువగా ఈ కళకు కేంద్రమనదగు న్యూయార్కు నగరానికి వెలుపల విస్తరిల్లుతున్నది. సామాన్య జనరంజకముగా ఉండి బాగా డబ్బుచేసుకోగన కళల విషయములో ఇబ్బంది లేదు. వాటికవే అభివృద్ధిచెందుతుంటవి. కాగా పామర జనరంజకంగా ఉండని కళలు అంతగా డబ్బుచేసుకోలేవు. కనుక వాటికి ఇతర సహాయం అవసరం. చారిత్రకంగాచూస్తే అమెరికాలోకూడ ఇతరదేశాలలో వలెనే పూర్వము సంపన్నులు ఈ కళలను పోషిస్తుండేవారు. అయితే అంతటి సంపన్నులు బహుకొద్ది మంది ఉండేవారు. ఈనాడు వ్యక్తిగతపోషకులకు బదులు దేశములో విరివిగాఉన్న లోకోపకారకసంస్థలు (ఫౌండేషన్స్) ఈకళల పోషణకు పూనుకొంటున్నవి.

అమెరికాలో ప్రస్తుతంఇటువంటి లోకోపకారక సంస్థలు 5,000 కుపైగా ఉన్నవి. ఈఅన్ని సంస్థలు ఇచ్చిన విరాళాలపూర్తి వివరాలు అందలేదుగాని, అయితే తెలిసిన లెక్కలనుబట్టి 1962 లో ఈసంస్థలు 31 కోట్ల 50 లక్షలడాలర్లమేరకు విరాళాలు ఇచ్చినట్టు లేలింది. ఇందులో 45 శాతం విద్యాకార్యక్రమాలకు; 17 శాతం అంతర్జాతీయచదువులూ, సహాయాల నిమిత్తమూ; 14 శాతం శాస్త్రబోధనకు, ప్రజారోగ్యానికి 10 శాతమూ; సంక్షేమ కార్యాలకు 6 శాతమూ; సారస్వతానికి 5 శాతమూ; మత కార్యాలకు 2 శాతమూ లభించింది.

ఇందులో సారస్వతాలకు ఇచ్చింది 1,55,00,000 డాలర్లు ఈ మొత్తంలో 58,60,000 డాలర్లు, మ్యూజియములకు 29,00,000 డాలర్లు, భాషా, సాహిత్యాలకు, 25,00,000 డాలర్లు సంగీతానికి, 19,00,000 డాలర్లు కళలు, వాస్తు శిల్పానికి, 14,00,000 డాలర్లుప్రదర్శక కళలకు లభించింది. విద్యా, ప్రజారోగ్యం, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ఇచ్చిన విరాళాలతో పోలిస్తే కళలకు ప్రయివేటు సహాయం స్వల్పంగానే కనపడుతుంది. కాని ఇది నానాటికిహెచ్చుతున్నది.

ప్రాంతీయ ధర్మసంస్థలు శక్తిసామర్థ్యాలు చూసేవారికి; ప్రజలకు ఆసక్తి ఉన్నకళలకూ మాత్రమే సహాయం చేస్తామని చెబుతున్నవి. కాగా పెద్ద పెద్దధర్మసంస్థలు ఏదో ఒక కళను తీసుకొని దానికి అవసరమైన వ్యవస్థీకరణ, అభివృద్ధికోసం సహాయపడుతున్నవి.

ఇందుకు ఫోర్డు ధర్మసంస్థమంచి ఉదాహరణ ఈ సంస్థ నటన,దర్శకత్వం,నాటకీకరణల ప్రోత్సాహానికి 61,00,000 డాలర్లు విరాళంగా (1963 లో) ఇచ్చింది. 1957 నుంచి ఫోర్డు ధర్మసంస్థ శక్తిసామర్థ్యాలు రుజువుచేసుకొన్న కళాకారులకు, సృజనాత్మక, ప్రదర్శక కళలలో నూతన పరిశోధనలకు సహాయము చేస్తూ వస్తున్నది. 1962 లో ఈ సంస్థజరిపిన పరిశీలన ఫలితంగా సంస్థలద్వారా కళాపోషణ మంచిదన్న నిర్ణయానికివచ్చింది. లాభాలు తీయని సంస్థలకు సంవత్సరం పొడవునా ప్రదర్శనలు ఏర్పాటుచేసే సంస్థలకు ఫోర్డు ఫౌండేషను సహాయం లభిస్తున్నది.

ఈసంస్థ ఇతరపథకాలకు కూడా ధనసహాయం ఇవ్వప్రారంభించింది. 36మంది కళాకారుల చిత్ర,శిల్పాది కళా ఖండాలనుకొన్నది. బాస్టన్‌లో ఒక మ్యూజియానికి బాల్టిమోరులో ఒక కళానిలయానికి మరిన్ని కళాఖండాల సేకరణకుగాను విరాళాలిచ్చింది.

ఫోర్డు, రాకిఫెలర్ ధర్మసంస్థల వంటివి సహాయ వేతనాలు, విస్తృత కార్యక్రమాలవంటివి ఇస్తూనే ఉన్నవి, ఒక్క ఫోర్డు ధర్మసంస్థ 1962 లో 120 మంది సంగీత దర్శకులూ, సంగీత రూపక నటులకూ, వాద్య, గాత్ర పాటలకు ఇటా సహాయ వేతనాలిచ్చింది. అదేసంవత్సరంలో 85 యూనివర్సిటీముద్రణాలయాలకు, విజ్ఞానశాస్త్రాలలో ఉత్తమ గ్రంథాల ముద్రణకుగాను ధనసహాయం ఇవ్వటం జరిగింది.

చిన్నబస్తీలలోని చిన్న ధర్మసంస్థలుకూడా స్థానిక కళాకారులకు, సమాజాలకు ఇదేవిధంగాతమ శక్తిమేరకు సహాయపడ ప్రయత్నిస్తున్నవి.

ఇటువంటి వాటిలో యూజిన్ అండు ఎన్స్ మేయర్ ఫౌండేషన్ అనే ధర్మసంస్థ వాషింగ్టన్‌లో అనేక విరాళాలు ఇచ్చింది, సంగీత రంగంలో అండర్సన్ ఫౌండేషన్ అనే ఇంకొక ధర్మసంస్థ అనేక విరాళాలిచ్చింది,

ఇట్లా లోకోపకారక సంస్థలు కళాపోషణకు పూనుకొన్న ఫలితంగానే వాషింగ్టన్ నగరంలో జాతీయ సాంస్కృతిక కేంద్రం ఒకటి నిర్మించాలన్న ప్రతిపాదన రూపొందింది. దీనికి ప్రభుత్వం, వ్యక్తులు, లోకోపకారక సంస్థలు ప్రయివేటు వ్యాపార సంస్థలు విరాళాలిస్తవి.

—జేమ్స్ ఎల్. స్యూసిస్

గ్రాడ్యుయేట్ వలంటరీ సర్వీస్ విదేశీ పథకంక్రింద ఇండియాలోని పాఠశాలలు కాలేజీల్లో పనిచేయడానికి వచ్చిన 16 గురు బ్రిటిష్ విద్యావంతుల్లో ఈమె ఒకతే. మిస్ మేరీరోజ్ హిక్కీ కలకత్తాచేరిడార్జిలింగ్ వెళ్లింది.

ఒక్క ఆన్-ఆఫ్ స్విచ్‌తో మాత్రమే పనిచేయగల మేలురకపు ఆటోమేటిక్ టెలివిజన్ కెమెరాఇది. మార్కొనీ వైర్లెస్ టెలిగ్రాఫ్ సంస్థ తయారుచేసిన ఈకెమెరాఅన్ని క్లిష్టవాతావరణాల్లోనూ అన్నిరకాల వెలుగుపరిస్థితుల్లోను పనిచేయగలదు.

ఉపాధ్యాయ దినోత్సవాలు

అచ్చంపేట

రాష్ట్రపతి రాధాకృష్ణ జన్మదినోత్సవము పురస్కరించుకొని మహబూబ్ నగరం జిల్లా అచ్చంపేట, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "ఉపాధ్యాయ దినోత్సవము" జరిగినది.

ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. సుబ్బయశర్మ, సమావేశమునకు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయులు శ్రీ ఎన్. నారాయణరావు, రాధాకృష్ణ ఆచార్యునిగా ప్రముఖ వేదాంతిగా, రాజ్యతంత్రజ్ఞునిగా, ఒనరించిన సేవను ఉగ్గడించారు. ఆ మహనీయ వేదాంతి యొక్క పదామృతమును గ్రోలి మన జీవితములను ధన్యము గావించవలయునని ఉద్బోధించారు.

హిందీ పండితులు శ్రీ బి. నాగభూషణం పూర్వకాలమున ఆచార్యునకు గల ప్రాముఖ్యతను వివరిస్తూ రాధాకృష్ణ బహుముఖ ప్రజ్ఞతను ప్రస్తుతించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో సహకరించి విద్య నార్జించాలని అన్నారు.

ప్రధానోపాధ్యాయులు నవభారత నిర్మాణములో ఉపాధ్యాయుని పాత్ర యొక్క విశిష్టతను వివరిస్తూ, ఉపాధ్యాయుని పట్ల విద్యార్థికి గౌరవ భావమును, విద్యార్థి పట్ల ఉపాధ్యాయునికి వాత్సల్యము ఉండవలయునని నుడివినారు.

ఉపాధ్యాయుల సంక్షేమ నిధి సేకరణ చేయటకొరకై ఈ సమావేశము తీర్మానించింది.

శంకరంపేట

రాష్ట్రపతి రాధాకృష్ణన్ జన్మదినోత్సవమును ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవముగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకరంపేట, తాః అందోలులో ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. రాధాకృష్ణ (ఎం. ఏ) ఆధ్వర్యమున జరిగినది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసిన పెద్ద ఊరేగింపులో రాష్ట్రపతి ఆయురారోగ్యములకు, ఉపాధ్యాయుల పురోభివృద్ధికి నినాదములు చేసిరి.

మాజీ యం. యల్. ఏ. శ్రీ వెంకటరాజేశ్వరశాస్త్రి, అధ్యక్షతన సమావేశము జరుపబడినది. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను రాష్ట్రపతి యొక్క ఉన్నతాదర్శములను మరియు గురువులు బోధించునది సరిగా అవగాహనము చేసుకవలయునని విద్యార్థులను ఉద్బోధించిరి. జాతీయ సంక్షేమ ఉపాధ్యాయనిధికి ఉదాహరణముగా విరాళములు నొసగుమని సభికులను కోరిరి.

మరి కొందరు ఉపాధ్యాయులు గూడా ప్రస్తుత సమయములోని ఉపాధ్యాయుల పేదస్థితిని సోదాహరణముగ వివరించిరి. ఆతర్వాత ఉపాధ్యాయులు, విద్యార్థులుకలిసి ఉపాధ్యాయ సంక్షేమనిధికి విరాళములు ప్రోగుచేసిరి.

పెద్దపల్లి

పద్దపల్లి బ్లాకు ఉపాధ్యాయ సంఘము ద్వారా రాధాకృష్ణన్ జన్మదినోత్సవ సందర్భమున జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సమితి ఉపాధ్యాయులు దాదాపు నూటఇరవై మంది హాజరైనారు.

ఉదయం ప్రభాతఫేరీ, పెద్దపల్లి సమితి ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు యం. వెంకటేశం గుప్త, ఝండా వందనం చేసినారు. శ్రీ అమర్‌చందు ఓస్వాల్ పురపాలక సంఘాధ్యక్షుల రాధాకృష్ణపటావిష్కరణడా॥శ్రీ వేణుగోపాలరావు అధ్యక్షతన సమావేశము జరిగినది. శ్రీ యం. వెంకటేశంగుప్త స్వాగతోపన్యాసమిచ్చారు. శ్రీ ఎం. దేశికాచార్యులు (ప్ర. ఉ.) లు, పి. యస్. ఆర్. కృష్ణమూర్తి, పి. మలహరి, తిరుపతిరావు, సత్యనారాయణమూర్తి, లక్ష్మీనారాయణ, శ్యామ్యూల్, కృష్ణమాచార్యులు, సూర్యారావు, నీలకంఠం సత్తయ్యలు వివిధ భాషలలో రాధాకృష్ణ జీవిత విశేషాలు, ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయుని పాత్ర, దేశరక్షణ తరుణములో ఆధ్యాత్మికశక్తి యొక్క అవశ్యకత మొదలగు విషయములు చర్చించిరి. అనంతరం పుర ప్రముఖులైన శ్రీ అమర్‌చందు, మరియు పి. శంకరయ్య పంచాయతీ రాజ్యంలో ఉపాధ్యాయుడు కొన్ని అవసరతవకలకు గురి కావనివచ్చినను సాధ్యమైనంతవరకు ప్రజా ప్రతినిధులు వానిని తొలగించుటకు ప్రయత్నములు చేయుటకు ప్రయత్నించుచున్నారని పేర్కొన్నారు.

లాల్ దర్వాజ

వెంకటరావు మెమోరియల్ మిడిల్ స్కూల్ నందున్న పాధ్యాయులందరుకలసి, విద్యార్థుల సహాయంతో ఉపాధ్యాయుల సంక్షేమ దినోత్సవం జరిపిరి. బస్తీ పెద్దల నుండి ఉపాధ్యాయుల సంక్షేమనిధి రూ. 20 వరకు వసూలు చేయబడినవి. మరుసటి దినము న శ్రీ ఉమామహేశ్వర శాస్త్రి ఆధ్వర్యమున సభ జరుపబడినది. డా॥ రాధాకృష్ణ జీవితముగురించి పలువురు ఉపన్యసించినారు.

దోమ

జిల్లాపరిషత్ మాధ్యమిక పాఠశాల దోమ నాడు పర్గినదు ఉపాధ్యాయ దినోత్సవము జరుపబడెను.

ముందురోజున వాల్ పోస్టరుల ద్వారా గ్రామమునందు ప్రచారము జరుపబడెను. ఈసెలవు లేదిన పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. తిరుమలాచార్య అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. సమావేశమునందు ఉపాధ్యాయుల ప్రాధాన్యము గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉపన్యసించిరి. వ్యాసరచన పోటీలో మహమ్మద్ యూసుపు 8వ తరగతి విద్యార్థికి ప్రథమ బహుమతి దొరికినది.

ఈ సమావేశములోనే సంరక్షకుల సంఘము ఎన్నుకొనబడెను. ఈ సంఘమునకు శ్రీ మాన్ మాలిపటేల్ బుచ్చిరెడ్డి కార్యదర్శిగను, పంచాయితీ సర్పంచ్ శ్రీగడిగచంద్రయ్య ఉపకార్యదర్శి, శ్రీయుతులు భీమసేన్ రావు, అంతిరెడ్డి, రఘుపతిరెడ్డి, గుండేరావు,వారాల పెదనర్సింహులుగారలు దోమ గ్రామము నుండియు, శ్రీయుతులు బచ్చన్న, అనంతరెడ్డి, చింతలపల్లి లింగిప్ప, మాలనర్సయ్యలు ఇతర గ్రామములనుండియు సంఘ సభ్యులుగ ఎన్నుకొనబడిరి.

సమావేశమువదు ఉపాధ్యాయ జాతీయ సంక్షేమనిధికి రూ. 30 లు విరాళము వసూలు చేయబడెను.

రామడుగు

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ జన్మదినోత్సవ సందర్భమున 5 సెప్టెంబర్ ఉపాధ్యాయదినోత్సవముజరుపబడినది.

మధ్యాహ్నము ఉపాధ్యాయ సంక్షేమనిధి సేకరించినారు. సాయంత్రము జరిగిన బహిరంగసభకు విద్యాకమిటీ ఉపాధ్యక్షులు శ్రీరామచంద్రరావు అధ్యక్షత వహించారు ఇట్టి సభలో శ్రీయుతులు సుబ్బారావుగారు, సాబశివరావు, మధుసూదనాచార్యులు సర్ కోడయ్యగారు, శ్రీ నివాసరావు (శ్రీమాధికారి) విద్యార్థి శ్రీకుమార్ మధుసూదన్ రావులుకూడ ఉపన్యసించారు. శ్రీ మధుసూదనాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్

జిల్లా కేంద్ర గ్రంథాలయములో శ్రీ ఉదయరాజు శేషగిరిరావు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవము జరిగినది. శ్రీ కె. తుక్కారావు (అడ్వొకేటు) ప్రారంభోపన్యాసము చేస్తూ ఉపాధ్యాయులు సత్ప్రవర్తన ప్రభావం విద్యార్థులపై పడగలదనీ, పాఠశాల సక్రమంగా రూపొందగలదన్నారు.

శ్రీ భాస్కరాచార్యులు (పబ్లిసిటి ఆఫీసరు) మాట్లాడుతూ ప్రపంచంలో ఉపాధ్యాయునిస్థానం చాలా గొప్పదన్నారు.

శేషగిరిరావు ఉపన్యసించు చూసాహిత్యకులు అమరకోశమును, నిఘంటువులను, వ్యాకరణమును,తుణ్ణముగా అభ్యసించి లక్షణ అలంకారములను తెలుసుకొని చదోబద్ధముగా రచనలను సాగించాలన్నారు. తదనంతరం, తాము రచించిన "మనోరమ" యను కావ్యము నుండియు పద్యములను చదివినారు. ఎన్నియో ఉపమానములిస్తూ శ్రీవామనరెడ్డి రాధాకృష్ణ జీవితచరిత్రనువర్ణించారు శ్రీ బి. వెంకట రామారావు రాధాకృష్ణా జీవిత చరిత్రను వివరించారు.

శ్రీ యం. నరసింహారెడ్డి, వి. పాండ్. రాజలింగం, మున్నగు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ సంతపురి రాంకిషన్‌రావు, శ్రీ సి. హెచ్. రాజలింగంలు తమ రచనలను చదివి వినిపించారు. తదనంతరం శ్రీ ఉదయరాజు గ్రంథములను, రచయితలను ప్రాచీన రచనలను, పరిచయంచేస్తూ సాహిత్యమునకు సంబంధించిన విజ్ఞానములను ప్రబోధిస్తూ తమ రచనలలోని పద్యములను చదివి వినిపించారు. లోకల్ లైబ్రరి కార్యదర్శి శ్రీ కె. దామోదర్ రావు కృతజ్ఞతలు తెల్పారు.

గడిపెద్దాపురము

ఉపాధ్యాయ బృందముచే ప్రభాతఫేరి అనంతరము బాలురచే అధిక సంఖ్యలో పంచాయతి భవనములో సమావేశమై శ్రీగులాంమహ్మన్ ప్ర. ఉ. ఆధ్వర్యమున శ్రీ టి. వి. రమణయ్య స. ఉ, బి. రామయ్య, జి. జి. కిష్టయ్య స. ఉ. లు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతైనా బాధ్యత కలిగియుండాలనియు విద్యార్థుల ప్రగతి, సంస్కృతి వివిధ భాషా పరిజ్ఞానము నెరవేరవలెనన్న ఉపాధ్యాయుల సహకార మత్యవసరమని ప్రబోధించారు.

వసూలైన ఉపాధ్యాయ సంక్షేమ నిధి కార్యక్రమము విజయవంతముగా కొనసాగినది. పురజనులు బాలబాలికలతో కార్యక్రమము విజయవంతముగా కొనసాగినది.

....—

కొడుపాక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు

కొడుపాక, సెప్టెంబర్ 12

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కొడుపాక తాలూకా అందోల్ నందు ఈనెల 7వ. తేదిన 50 నుండి బాలురకు మధ్యాహ్న భోజన సౌకర్యము కల్పించబడినది. శ్రీ. గున్నయ్య పోలీస్ పటేల్ చే ప్రారంభించబడినది. ఆ పనూతులైన వారిలో శ్రీ. అమృతరావు ప్రధానోపాధ్యాయులు (బెడ్. పి. యమ్. యస్. నాగ్సాన్‌పల్లి) మాట్లాడుచు ప్రభుత్వముచే లభించు సహాయమును సక్రమముగా వినియోగించుకో వలయుననియు ఈ కార్యక్రమము వలన జరుగు లాభములను వివరించిరి.

శ్రీ. పి. లక్ష్మయ్య (సనోయో పాధ్యాయులు కొడుపాక)మాట్లాడుతూ బాలురను క్రమముగా బడికి పంపుచు వారి అనుదిన అభ్యాస అవసరములను తీర్చి వారి అభివృద్ధికై పాటు పడవలెననిరి. శ్రీ. బి.గురు చరణము (అసిస్టెంట్ టీచర్ బెడ్. పి. యమ్. యస్) మాట్లాడుచు గ్రామస్థులు ఐక్యతతో ఉండాలనీ చ్చిన ఉపాధ్యాయుల అవసరములను తీర్చుచు వారిచే లాభములను పొందవలయుననియు వారి బాగోగులను విచా

(నాల్గవ పేజీ చూడుడు)

సినీ-జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

హైద్రాబాద్‌లో సినీపరిశ్రమ పెంపొందే దారిఏమిటి?

తెలుగు చలన చిత్రరంగం మద్రాసు నుండి హైద్రాబాదుకు తరలాలని ఒక ఉద్దేశ్యం ఉద్యమరూపం తాలుస్తున్న దేగాని అందుకవసరమైన పరిస్థితులను ఎవరూ తయారుచేసుకోడంలేదు. నిర్మాతలకు వ్యాపారంగానూ, ప్రేక్షకులకు వ్యామోహంగాను మాత్రమే బలపడుతున్న సినిమారంగం పరిశ్రమగా నిలద్రొక్కుకోడానికి హైద్రాబాదులో ఒక ప్రత్యేక తారాగణాన్ని నిర్మాతలు, దర్శకులూ సృష్టించుకోడం ఒక్కటే మార్గం.

హైద్రాబాదులో చిత్ర నిర్మాణానికి నిర్మాతల్ని ఆహ్వానించడం ఒక మామూలైంది. అలాగే ఇప్పుడు అచారు చిత్రాలు హైద్రాబాదులోనే నిర్మించబడుతున్నాయి. దాని వల్ల హైద్రాబాదులో మనకున్న ఒకే ఒక స్టుడియో మూతపడకుండా పని ఇచ్చి నిలుపుకోగలుగుతున్నామేగాని పరిశ్రమ ఇక్కడ స్థిరపడే అవకాశాలు కల్పించుకోడంలేదు. మన తారాగణం అంతా మద్రాసులోనే ఉంటున్నది. వారిని హైద్రాబాదుకు రమ్మని ఎవరు బలవంతం చెయ్యలేదు, చేసినా లాభం ఉండదు. మద్రాసు తారాగణంతో హైద్రాబాదులో చిత్రాలు తీసినందువల్ల నిర్మాతలకు ఖర్చు లెక్కువవుతున్నాయేగాని తగ్గడంలేదు. పైగా షాట్‌డోర్ షూటింగులకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ రెడ్‌టేపిజం ఇబ్బందిగా ఉందని కూడా నిర్మాతలు భావిస్తున్నారు. హైద్రాబాదులో తెలుగు చిత్రాలు తయారవుతుంటే స్థానిక నటీనటులు సమర్థులైన వారు చిత్రరంగానికి పరిచయమై వర్ధమానులవుతారని సామాన్యులంతా ఆశిస్తారు. ప్రేక్షకులూ ఆ అభిప్రాయమే పడ్డారు. కాని ఫలితమేమిటి? స్టోరీ వాల్యూ లేకపోయినా స్టార్ వాల్యూ కోసం తాపత్రయపడే నిర్మాతల మద్రాసుతత్వ పోలేదని ఋజువవుతున్నది. "లోకల్ టేలెంట్" ప్రోత్సహించబడుతుందని ఆశించిన వారికి నిరాశ గమే అవుతున్నది. స్థానికులను జూనియర్ సహాయ ఆర్టిస్టులుగా కూడా ప్రోత్సహించి తయారుచేసుకొనే సాహసం, నూతన విలువలను తారాగణానికి చేర్చుకుందామనే తపన మన దర్శకుల్లో, నిర్మాతల్లో కనిపించడంలేదు. స్థానికుల్ని మందలో చేర్చి చప్పట్లుకొట్టడానికో, డాన్స్‌వంటర్లలో ప్రేక్షకులుగానో, ఒక చెయ్యి కనిపించేట్లో ఒక కాలు కనిపించేట్లో పాట్లలో చేర్చి లోకల్ టేలెంటును ప్రోహిస్తున్నామని చెప్పుకొనే వారెవరైనా ఉంటే వారు చలనచిత్ర పరిశ్రమను హైద్రాబాదులో స్థిరపరచాలనే ఆశయాన్ని కేవలం నినాదప్రాయంగా మాత్రమే అనుసరిస్తున్నారనుకోవాలి.

సినిమా పరిశ్రమ హైద్రాబాదులో స్థిరపడాలంటే మద్రాసులో ఉంటున్న తారాగణంతో పెద్ద అవసరాలేమీ లేకుండా మొత్తం చిత్రం లోకల్ టేలెంటుతో నిర్మిస్తూ నిర్మాణఖర్చుల్ని తగ్గించుకుంటూ చిత్ర నిర్మాణంలో కొత్త ముఖాల్ని ప్రవేశపెడుతూ కొత్త తారాగణానికి అనువైన కొత్త తరహా కథల్ని తయారుచేసుకుంటూ మన సినిమా ఫార్ములాను ఛేదించగల సాహసికులైన నిర్మాతలూ, ఔపిశగల దర్శకులూ మనకవసరం. హైద్రాబాదులో నటీనటులు దొరకడం లేదనే జవాబు తరుచు ఇస్తున్నారు సినీపరిశ్రమ ప్రముఖులు. జరుగుతున్న ప్రయత్నలోపానికి, మారని పాతవాల్యూల తత్వానికి యిది జవాబు రూపమైన పరిస్థితి మాత్రమే.

నిజంగా హైద్రాబాదులో తెలుగు, హిందీ, మరాఠీ, కన్నడ చిత్రాల నిర్మాణానికి అవకాశాలు పూర్తిగా ఎవ్వరూ వినియోగించుకోవడంలేదు. మద్రాసు నుండి విమానాల్లో రావడం మళ్ళీ మద్రాసుకే ప్రతి అవసరానికీ ప్రయాణాలు కట్టడమే సరిపోతున్నది. స్థానిక టేలెంటుకోసం సరైన "హంట్" ఇంతవరకూ ఎవ్వరూ చేయలేదు. కాదు కూడదంటే హైద్రాబాదులో చలన చిత్ర పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం తగు ప్రోత్సాహం ఇవ్వడంలేదని కూడా ఒక ఆరోపణ ఉంది. ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహం మేటువంటిదో కచ్చితంగా ఒక్కరూ చెప్పరు. ప్రభుత్వం సినిమా ఎక్సిమెంటు తెప్పించి సఫలీకృతం చేసి సహాయపడాలా? నిర్మాతలకు సబ్సిడీలు ఇవ్వాలా? ప్రభుత్వం ఏమిచేయాలో ఇదమిత్థంగా పరిశ్రమ వారు చెప్పలేకపోతున్నారు.

కాని, హైద్రాబాదులో చిత్ర పరిశ్రమను సుస్థిరం చేయడానికి కాకపోయినా చిత్ర నిర్మాణపు ఖర్చుల్ని తగ్గించుకోవడం పరిశ్రమ భవిష్యత్తులో ఒక విజయవంతమైన మలుపుకు మూలం అవుతుంది.

హైద్రాబాదులో కొత్త తారాగణాన్ని తయారుచేసుకుంటే మద్రాసు తారాగణం కోసమయ్యే ఖర్చులో సగం ఖర్చు చాలు హైద్రాబాదులో చిత్ర నిర్మాణానికి. ఇందువల్ల తెరకు కొత్త ఫేస్ పరిచయమౌతుంది. సినిమా తత్వాతత్వ దేశాన్ని పరిపాలించే వారెవ్వరనే ప్రశ్న రాజకీయాల్లో ఉత్పన్నమౌతున్నట్లే సినిమారంగంలో పాతికేళ్ళ రజతోత్సవ జీవితం గడిపిన తర్వాత ఏ నాగేశ్వరరావో మరో ఏ ఎన్. టి. రామారావో మరే తారా మణియో రిటైరైతే వారి తర్వాత మనకు సినిమా హీరో హీరోయిన్లు ఎవ్వరనే తీరని ప్రశ్న ఎదురు కాకుండ నిర్మాతలూ దర్శకులూ ఇప్పటినుండే ప్రయత్నించడం చాలా అవసరం. ఇందుకు హైద్రాబాదు ఒక్కటే సరైన కేంద్రం.

తెలుగులో వెల్వెడుతున్న నవలలన్నీ తెరకెక్కించే ప్రయత్నాల మీద మన నిర్మాతలు దర్శకులూ శ్రద్ధ వహించడం ద్వారా కూడా తెలుగు సినీ పరిశ్రమను ఉజ్జీవింపజేయవచ్చు. కొత్త తారాగణానికి అనువైన కథల్ని తయారుచేసుకోవాలి. స్టార్ వాల్యూ మీద దృష్టి తగ్గించి సాంకేతిక నైపుణ్యం మీద దృష్టి పెంచాలి. పల్లి సీటీ వ్యవహారంలో కూడా చిత్ర విజయానికి పాటుపడే తెరవెనుక వ్యక్తులకు తగు ప్రాధాన్యమిచ్చేట్లు కొత్త పంథా త్రొక్కాలి.

తక్కువ సెట్లతో తక్కువ తారాగణ సంఖ్యతో తక్కువ కాలంలో చిత్రం నిర్మించేందుకు వీలైన కథల్ని ఎన్నుకోవాలి. ఇటీవల దిల్ ఏక్ మందిర్ రజతోత్సవ సందర్భంగా కేవలం ఐదారుగురు తారలతో ఒకేఒక్క సెట్టుతో 31 షూటింగ్ దినాల్లో దర్శక నిర్మాత శ్రీధర్ ఆ చిత్రం నిర్మించినందుకు అభినందించారు. అభిభట్టాచార్య నటించిన బెంగాలీ చిత్రం సువర్ణరేఖ కూడా ఒకే ఇన్‌డోర్ సెట్ మీద తీశారట. అభిభట్టాచార్య భార్య ప్రానితి భట్టాచార్య తీసిన "మధ్యరాత్రి తారా" అను చిత్రం పినాకి ముఖర్జీ దర్శకత్వాన 30 రోజుల్లో తయారైంది. ఉత్తమ కథా బలువులు, నటన లభించగల బెంగాల్ చిత్రాలకు స్టార్ వాల్యూ సమస్య లేకపోవడం మనవారు గమనించకుండా ఉన్నారా?

అయితే, నిర్మాతలు దర్శకులూ కొత్త ప్రయోగాలు చేసి హైద్రాబాదులో సినిమా పరిశ్రమను స్థిరపరచడానికి సాహసించే పరిస్థితుల్లో ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయసహకారాలు అవసరమో స్పష్టంగా ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేట్లు కచ్చితపరిచడం అవసరం. అప్పుడే సినిమా రంగంలో నూతన ప్రయోగాలపట్ల ప్రజాభిమానం కూడా లభిస్తుంది, ప్రజాభిరుచుల్లో మార్పు రావలసిన అవశ్యకతను ప్రేక్షకులు కూడా అవగాహన చేసుకోగలుగుతారు. ఈ దృష్ట్యా కొంత పరిశీలనాత్మక కృషిని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తలపెట్టినట్లు తెలుస్తున్నది.

ఆటోగ్రాఫుల వేట

అసలే తారలపట్ల ప్రచారమౌతున్న గ్లామర్ వల్ల తారల నిత్యజీవితం కేవలం స్టుడియోలకు వాళ్ళ యిళ్ళకు మాత్రమే పరిమితమవుతున్నది. తారలు జనంలోకి వచ్చి ముట్టడింపబడకుండా పోలేకపోతున్నారు. కె. ఏ. అబ్బాస్ రచయితగా నిర్మాతగా దర్శకుడుగా నిర్మించిన "శహర్ ఔర్ సప్నా" చిత్రంలో హీరోయిన్‌గా పరిచయమౌతున్న నూతన తార సురేఖ (ఆరతిలో కూడ చిన్నపాత్ర నటించింది) తారాభిమానులదాడికి తట్టుకోలేక తన కాలేజి చదువులకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందట. సాంకేతిక నిపుణుల్ని విస్మరించి తారల మీద ప్రజల్లో మోజు పెంచుతున్న తరహా పబ్లిసిటివల్ల నిర్మాతలు తారల ప్రాబల్యానికి లోబడిపోవలసి వస్తోంది. తారల నిత్యజీవితం కూడా కృత్రిమంగా తయారవుతున్నది.

గతవారంలో దిల్ ఏక్ మందిర్ రజతోత్సవాలకు రాజ్ కుమార్, రాజేంద్రకుమార్‌లు వచ్చారు. (మీనా కుమారి రాకపోలట్టి సరిపోయింది) ఆటోగ్రాఫ్ హంటర్లు చేసిన దాడి అపూర్వం. సభకు వచ్చిన శ్రీ అక్కినేని కూడా ఎన్ని ఆటోగ్రాఫ్సు లిచ్చారో! ఆ సాయంత్రం పెర్సిస్‌లో జరిగిన అల్పాహార విందులోనూ అంతే. ఆరాత్రి జరిగిన విందుకు నాగేశ్వరరావు, సావిత్రి, జమున హాజరైతే ఇక అక్కడ వారిని చుట్టుముట్టి ఆటోగ్రాఫ్ హంటర్లు ఎంతఇబ్బందిపెట్టారో చెప్పడం కష్టం.

రచయితగా జగ్గయ్య

సినీ నటుడు జగ్గయ్య సాహిత్యవాది కూడానని త్వరలో ఋజువు చేసుకోబోతున్నారు. లెటరేచర్ పట్ల భద్రుడైన జగ్గయ్య ఇప్పుడు రవీంద్ర సారస్వతాన్ని తెలుగులోకి అనువదిస్తున్నారు. శాకిపైస్, నటీకపూజా, కింగ్‌ఆఫ్ దిడార్క్ ఛేంబర్, మానిని అను నాటకాల్ని ఆయన అనూదితం చేశారు. మరో 60 టాగూర్ గీతాల్ని కూడా తెలుగు చేశారు. స్వయంగా కూడా ఆయన కవిత పలికిస్తున్నారు.

నటులు నటనానే వృత్తిగా పెట్టుకోడంతోపాటు తమ అభిరుచులకు అనుగుణమైన కొత్త రంగాలను త్రొక్కడం కూడా సినిమా పరిశ్రమ విస్తరణకు కొత్త సామర్థ్యాల పరిచయానికి తోడ్పడుతుంది.

మద్రాసు తారల విచిత్ర వేషధారణ "క్విజ్"

కాస్మాపాలిటన్ లేడీస్‌క్లబ్ ఆధ్వర్యాన హోటల్ అశోకలో ఆగస్టు 24 న జరిగిన ఒక అల్పాహార విందు సందర్భంగా ఫిల్మ్‌తారల క్విజ్ కార్యక్రమం పలువుర్ని ఆకర్షించింది. "మెర్సీహోం" సహాయార్థం జరిగిన ఈ కార్యక్రమానికి మద్రాసు గవర్నర్ విష్ణురాం మేధీ సతీమణి, మద్రాసు ఆరోగ్యమంత్రిణి శ్రీమతి జ్యోతి వెంకటాచలం మున్నగు ప్రముఖులు విచ్చేశారు.

ఈ విచిత్ర వేషధారణ కార్యక్రమంలో పోల్చుకోలేనంతగా తయారై వినోదం చేకూర్చిన ఎస్. జానకి అరబ్బు యువకుని వేషంకట్టింది. చంద్రకాంత బుడబుక్కలవాని వేషం, దేవిక, దక్షిణాది పెళ్ళికూతురు వేషం ధరించారు. పద్మినీ ప్రియదర్శిని బర్మా యువతిగా కనిపించింది.

మద్రాసు హిందీ చిత్రాలు

బొంబాయి హిందీ తారలు తరుచు మద్రాసు రావడం, మద్రాసు నిర్మాతలు హిందీ చిత్రాల్లో పాల్గొనడం ఈ మధ్య ఎక్కువై మద్రాసు-బొంబాయిల మధ్య "విమానాల సినిమా వలెన" ఒకటి తయారవుతున్నది. శుభం.

దర్శక నిర్మాత ఎస్. రాఘవన్ హిందీలో తీస్తున్న తొలి చిత్రానికి "జిత్నేదూర్ ఉత్నేపాస్" అని పేరు పెట్టారు. దీని నిర్మాణం మాత్రము బొంబాయిలోనే సాగుతున్నది. అశోక్ కుమార్, ధర్మేంద్ర, కల్పన, నిరూపారాయ్, విజయచౌధరి, కె. ఎన్. సింగ్, భగవాన్ నటిస్తున్నారు. దీపావళికి పూర్తిచేయదలుస్తున్న యీ చిత్రానికి సి. రామచంద్ర సంగీతం కూరుస్తున్నారు.

కె. వేలుమణి నిర్మాతగా కె. శంకర్ దర్శకత్వాన ఈస్టుమన్‌కలర్‌లో షమ్మీకపూర్, సాధనా జంటతో తీయబడే "రాజకుమార్" చిత్రం షాట్‌డోర్ షూటింగులు ఊటీ, మైసూర్లలో ప్రారంభమయ్యాయి. పృథ్వీరాజ్, ప్రాణ్, ఓంప్రకాశ్‌లు కూడా నటిస్తున్నారు.

అంజలి పిక్చర్స్ బ్యానర్ క్రింద నిర్మాత ఆదినారాయణరావు స్వయముగా సంగీతం కూర్చుతూ నిర్మిస్తున్న "పూలోంకీసేజ్" చిత్రం పాటల రికార్డింగ్ కోసం అంజలీ, ఆదినారాయణరావులు ఈ మధ్య బొంబాయివెళ్లారు. ఊటీలో షాట్‌డోర్ షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కావచ్చు. ఇందరాజ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మనోజ్‌కుమార్, వైజయంతిమాల, మహమూద్ మున్నగువారు నటిస్తున్నారు.

జంగ్లీ హీరో జాన్వార్‌లో

హిందీ చలన చిత్రరంగంలో హీరో కమెడియన్‌గా ప్రసిద్ధికన్న "జంగ్లీ" హీరో షమ్మీకపూర్ "ప్రొఫెసర్" గానూ "బ్లఫ్‌మాస్టర్" గానూ ప్రేక్షకుల్ని అలరించి ఇప్పుడు "జాన్వర్" హీరోగా నటిస్తున్నాడు. రూహీ ఫిలిమ్స్ వారు ఈస్టుమన్‌కలర్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ నృత్యఘట్టం ఒకటి రాజశ్రీతో చిత్రీకరించారు. భప్పీసోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంగీతం శంకర్-జైకిషన్ కూరుస్తున్నారు.

సత్యజిత్ రాయ్ కొత్త చిత్రం

భారతీయ చిత్రాలంటే సత్యజిత్ రాయ్ చిత్రాలేనని ఉత్తమ-విజయవంతమైన చిత్ర దర్శకుడంటే సత్యజిత్ రాయ్ అని విదేశస్తులు భావించే రీతిని అంతర్జాతీయ ఖ్యాతినందుకున్న శ్రీ సత్యజిత్ రాయ్ ఈసారి టాగూర్ కథను ఫిలింగా తీయదలిచారు. "నష్టనీడ్." అను టాగూర్ కథను ఆయన ఇందుకు నిర్ణయించుకున్నారట. సత్యజిత్ తీసిన ఇటీవలి చిత్రం "మహానగర్" లో నటించిన మాధవీముఖర్జీ, సౌమిత్రఛటర్జీలు ఇందులో ప్రధాన భూమికలు ధరిస్తారట. ఈ చిత్రానికి నిర్మాత శ్రీ ఆర్. డి. బన్సాల్. కలకత్తాలోని డాల్టన్‌గంజ్ (బిహారు) లోను మూడు ఫ్యాక్టరీలు కలిగిఉండి ప్రధానముగా శానిటరీ సామగ్రుల వ్యాపారం నిర్వహించే శ్రీ బన్సాల్ యు. పి. లో పుట్టి బెంగాల్‌లో స్థిరపడి తన పెట్టుబడుల్ని చలనచిత్ర రంగంలో కూడా ప్రవేశపెట్టారు. నిర్మాతగా శ్రీ అజయకుమార్ దర్శకత్వాన శ్రీ ఆర్. డి. బన్సాల్ తయారు చేసిన "సాత్‌పాకేట్ ధా" అను చిత్రం మాస్కో చలన చిత్రోత్సవంలో ఉత్తమ బహుమతి సాధించుకున్న విషయం పాఠకులెరిగినదే.

మరాఠీ ఫిలింలో మహమూద్ సుభాఖోటే జంట

బొంబాయి చిత్ర రంగంలోని హాస్యజంట మహమూద్, సుభాఖోటేలు ఇప్పుడు తొలిసారిగా మరాఠీ చిత్రంలోకూడా నటించబోతున్నారు. ఇంగ్లీషు నాటకం "మిస్టూప్స్‌టుకాన్‌కర్" అను దానిని మరాఠీ అనుకరణ "యామాలక్" గా ఈ చిత్రం ఈ నెలలోనే సెట్స్‌కు వెళ్తుంది. విష్ణు చిత్ర బ్యానరుక్రింద తయారుకానున్న ఈ చిత్రానికి నిర్మాత దర్శకుడుకూడా సుభాఖోటే తప్పడ అగు నందూఖోటే స్క్రీన్‌ప్లే కూడా ఆయనే తయారు చేస్తున్నారు. రెండు పాటలు అప్పుడే ఆశాభోస్లే పాడగా రికార్డు చేయబడ్డాయట.

"ది విన్‌స్టన్ ఎఫేర్" చిత్రం షాట్‌డోర్ షూటింగ్‌లకై ఢిల్లీకివచ్చిన అమెరికన్ నిర్మాత సెల్జ్‌జర్ (మధ్యన) బ్రిటిష్ డైరెక్టర్ గేహామిల్టన్ (కుడివైపుకు)లతో భారత సమాచారశాఖ కార్యదర్శి శ్రీనవాబ్ సింగ్ (ఎడమన).

'ది విన్‌స్టన్ ఎఫేర్' ఢిల్లీ షూటింగ్‌కు 3 లక్షలఖర్చు

హాలీవుడ్‌పాస్టు పుస్తకం ఆధారంగా బ్రిటన్‌లో "ది విన్‌స్టన్ ఎఫెయిరు" చిత్రం నిర్మించుకున్నారనీ ఈ చిత్రానికి అవసరమైన కొన్ని దృశ్యాలను ఆగస్టులో ఢిల్లీలో షూట్ చేశారనీ పాఠకులెరిగినదే. యుద్ధ కాలం నాటి సంఘటనలు ఈ కథలో ఇతివృత్తం. కానీ మామూలు యుద్ధ చిత్రములకు భిన్నంగా యీ ఫిలిమ్‌లో యుద్ధములు చూపించే దృశ్యములు ఉండవు.

ఆంగ్లో-అమెరికన్ సంబంధాల ఇతివృత్తంఇది-ఫిలిమ్‌కూడాఆంగ్లో-అమెరికన్ సంయుక్త నిర్మాణం. ప్రఖ్యాత అమెరికన్ ఫిలిమ్ నిర్మాత వార్నర్ సెల్ట్జర్ ఈఫిలిమ్‌ను లండన్ చేరువలోని ఎల్‌స్ట్రీలో-బ్రిటిష్ సాంకేతిక నిపుణులూ, తదితర బ్రిటిష్ ఉద్యోగులూ, బ్రిటిష్, అమెరికన్ నటులతో నిర్మిస్తున్నాడు. ఒకేఒక స్త్రీ పాత్రను ఫ్రెంచ్ తార ఫ్రాన్సుయెన్ నటిస్తున్నది. ఈ కథలో హీరో అమెరికా సైనికోద్యోగి-ఈ పాత్రను రాబర్టు మిచమ్ ధరిస్తున్నాడు. ఢిల్లీలో తీసిన దృశ్యములలో నటించే దుకు ఆతడు ఫిలిం బ్రిటిష్ డైరెక్టరు గైహామిల్టన్‌తోపాటుభారతదేశానికివచ్చాడు.

గైహామిల్టన్ దర్శకత్వం వహించిన "దికోల్టిట్‌జ్‌స్టోరీ" "మన్యులా" "ది డెవిల్స్ డిసిప్లిన్" "ఎడిచ్‌ఆఫ్ లార్సోని" "బెస్టుఅపు ఎనిమిస్" అంతర్జాతీయ ఖ్యాతి నార్జించినవి. ఈకథలోని మెయిడెన్స్‌హోటల్ సైనిక ప్రధాన కార్యాలయాలలో ఒకటి-ఒక సైనికుని విచారణ జరుగుతు ది. అదేవిధముగా స్విస్‌హోటల్ అనేది. సైనికుల భోజనశాల. వీటికి సంబంధించిన షాట్‌డోరుషాట్స్ తీయడానికే బ్రిటిష్ అమెరికన్ నిపుణులను భారతదేశానికి తీసుకురావలసి వచ్చినది. షూటింగులో సుమారు నలభయి భారతీయ ఎక్స్‌ట్రాలను నియమించారు. బ్రిటిష్ అమెరికన్ సైనికులుగా నటించడానికి; బ్రిటిష్ హైకమిషన్ అమెచ్యూర్ డ్రమెటిక్స్ క్లబ్‌సహకారంతో ఢిల్లీలోని బ్రిటిష్ పౌరులను తీసుకున్నారు. బ్రిటన్‌నుంచి తీసుకువచ్చిన దుస్తులూ, అలంకరణ సరంజామా వారికి సరిపోయినది. ఢిల్లీలో ఈ నిపుణులు రెండు వారము లున్నారు. వానల వల్ల అవాంతరాలు వచ్చినా పదురోజులు మాత్రమే షూటింగ్ జరిగినది. మంచి ఎండ, నిర్మాలాకాశం ఉంటవని వచ్చిన నిర్మాతలకు ఈ వానలు చాలా చీకాకు కలిగించినవట. ఢిల్లీలోఈషూటింగుకు మొత్తం రు. 3.32 లక్షలు అయినవటున్నారు.

భారతీయ "వి. ఐ. పి" శ్రీమతి తహమినా బాయి ధగే

మెట్రో గోల్డువిన్ మేయర్ అత్యధునాతన చిత్రం "ది వి.ఐ.పీస్" చిత్రం సందర్శించేందుకు భారత దేశం నుండి (ఇండియన్ ఎక్స్‌పోర్ట్ పోల్ ద్వారా) ఎన్నుకోబడిన వ్యక్తి హైద్రాబాదుకు చెందిన సాంఘిక సేవా కార్యకర్త్రిణి శ్రీమతి తహమినాబాయిధగే. ఈమె అనాథబాలల శరణాలయాన్ని కూడా హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్నారు. శ్రీమతి తహమినాబాయి భర్త శ్రీ వి. కె. ధగే హైద్రాబాదులో ప్రముఖ సాంఘిక సేవకుడు. హైద్రాబాద్-బొంబాయి నగరాల్లో అకౌంటింగు సంస్థలున్న ఛార్టర్డు అకౌంటెంట్-ప్రస్తుతం అనారోగ్యంగా ఉండి కోలుకుంటున్నారు.) శ్రీమతి ధగే "వి.ఐ-పి"గా ఉన్నుకోబడినందుకు చాలా ఆశ్చర్యాన్ని వెల్లడించారు. ఆమె విదేశ పర్యటనకు పోవడము ఇది రెండోసారి. శ్రీమతి తహమినాబాయిధగే పార్సీ యువతి, శ్రీ వి కె. ధగే హిందువు. ఇరువురి సస్కరణ వివాహ సమయంలోనూ ఇరువురూ తీసుకున్న ప్రతిజ్ఞ ప్రకారం అనాథ బాలురు 200 మందిని వీరు హైద్రాబాదు బాలల సహాయతాసంస్థ తరపునగల నాల్గుసంస్థలద్వారా సాకుతున్నారు.

సెప్టెంబరు 5న "వి.ఐ.పీస్" ప్రిమియర్ ప్రదర్శనకుగాను శ్రీమతి తహమినాబాయి లండన్ వెళ్లారు. లండన్‌లోని బాలల సంస్థలను కూడా ఆమె సందర్శిస్తుంది.

వి.ఐ.పీస్ చిత్రం సెప్టెంబరు 5 ననే బొంబాయిలోని మెట్రో, స్ట్రాండ్ థియేటర్లలో కూడా విడుదలైంది. చిత్ర మంతా మంచు తుఫాను వల్ల విమాన ప్రయాణానికి సిద్ధమై కూడా ఆగిపోయిన ఆరు పాత్రలతో లండన్ విమానాశ్రయంలో సాగుతుంది. ఈ చిత్రం నిర్మాతకూడా ఒకకథను కొనడానికి న్యూయార్కుకు బయలుదేరబోతే ఇలాగే మంచు తుఫానువల్ల విమానప్రయాణం ఆలస్యమైతే ఆతడు చేరేసరికి ఆకథను మరో నిర్మాత కొని వేయడంవల్ల "వి.ఐ.పీస్" నిర్మించాల్సి వచ్చింది.

కుటుంబ నియంత్రణపై భారతీయ చిత్రం

కుటుంబ నియంత్రణ అవసరమును విశదపరచేందుకు భారత కుటుంబ నియంత్రణ సంఘం తయారు చేసిన "ఇన్ యువర్ హాండ్స్" అనే ఫిలింను లండన్‌లో ఆగస్టు 26న ప్రదర్శించినారు. బొంబాయిలో నివసించే ఒక కుటుంబ కథ ఇందు ఇతివృత్తం. కుటుంబ నియంత్రణ అవసరాన్ని ప్రబోధించేందుకు అమెరికా, రోడీషియా, జపాన్, హాంగ్‌కాంగు, పోర్టొరికో, జర్మనీ, స్వీడన్‌లలో తయారైన ఫిలింలను కూడా బ్రిటనులో ఆసక్తిగల సంస్థలకు చూపించుతున్నారు.

సోవియట్-మధ్య ఆసియాలో చలనచిత్ర కళ

మధ్య ఆసియాలోని తాష్‌కెంట్ నగరంలో ప్రప్రథమంగా ఫిల్ము స్టూడియో ఆరంభమయింది 1924లో. ఈనాడు మధ్య ఆసియాలోని ఐదు సోవియట్ రిపబ్లిక్కులలోనూ అంటే ఉజ్‌బెకిస్తాన్, కజకిస్తాన్, తజికిస్తాన్, తుర్కుమేనియా అర్మీనియాలలో సొంత స్టూడియోలు వున్నాయి.

సోవియట్ మధ్య ఆసియా ఫిల్ము నిర్మాతలు వివిధ కథా వస్తువులతో అనేక చిత్రాలు తీశారు. చారిత్రక చిత్రాలను, ప్రజాజాతీయస్వాతంత్ర్య పోరాటాలను చిత్రించే ఫిల్ములనూ నిర్మించారు. ధైర్యసాహసాలతో నిండిన కథలనీ, పౌరాణిక గాథలనీ ("నసరెద్దీన్ సాహసకృత్యాలు" అనే చిత్రంలోవలె), పవిత్రమైన ప్రేమ గాథలనీ ("తఖిరు-జుఖ్రా" చిత్రంలో చూపినట్టు), అవినీతిపై నీతి విజయాన్ని సాధించిన కథలనీ ("మంచు హృదయం" చిత్రంలోవలె) తెరపైకి తెచ్చారు.

సోషలిస్టు సమాజాన్నీ, కమ్యూనిస్టు సమాజాన్నీ నిర్మిస్తోన్న ప్రజల జీవితాలను చిత్రించడంలోనే వీరుతమ శ్రద్ధనంతటినీ కేంద్రీకరిస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా ఉజ్‌బెకు ఫిల్ము స్టూడియోతీసిన "లెనిన్ తరపున" "ఎమిరాత్ పతనం", "తండ్రులు కొడుకులు" చిత్రాలనీ, కజాక్ ఫిల్ము వారు నిర్మించిన "లెనిన్ ఆజ్ఞ" "బోత్‌గోజ్" "స్టెప్పీలో బిర్చి వృక్షాలు" చిత్రాలనీ తజిక్ ఫిల్ము తీసిన "కమ్మరి పతాకం" "జుమ్ రాధ" చిత్రాలనీ, తుర్కుమేనియన్ ఫిల్ము స్టూడియో నిర్మించిన "కుటుంబ గౌరవం" "మాతోబాటు ప్రక్కప్రక్కనే" చిత్రాలనీ పేర్కొనవచ్చు.

1958లో ప్రథమ ఆఫ్రికా-ఆసియా చలన చిత్రోత్సవాన్ని జరిపేందుకు తాష్‌కెంటు నగరాన్ని ఎన్నుకోవడానికి కారణం లేకపోలేదు. 22 దేశాల చలన చిత్రకారులు పాల్గొన్న యీ చలనచిత్రోత్సవం యీరెండుఖండాలలోని సాంస్కృతిక జీవనంలో సంభవించిన ఒక అపూర్వసంఘటనగా చెప్పవచ్చు. ఈ చలనచిత్రోత్సవంలో అతిథిగా పాల్ రాబ్‌సన్ పాల్గొన్నాడు.

ఫ్రాంకుఫర్టు ఆన్‌దిమెయిన్‌లో జరిగిన చలన చిత్రోత్సవంలో కిరుఘీజు ఫిల్ము నిర్మించిన "ఛాల్‌పన్" చిత్రాన్ని ప్రదర్శించారు. కార్లోవి వేరీలో జరిగిన చలన చిత్రోత్సవంలో ఉజుబెకు ఫిల్ము నిర్మించిన "మానవాళి పంచవర్షాలు" "ఉజ్‌బెకిస్తాన్ కి సుస్వాగతం" అనే డాక్యుమెంటరీ చిత్రాలకు బహుమతులు లభించాయి. 1960లో కైరోలో జరిగిన ఆఫ్రికా-ఆసియా చలనచిత్రోత్సవంలో తజిక్ ఫిల్ము నిర్మించిన "కవితల వ్రాత" చిత్రానికి గ్రాండుప్రిక్సు బహుమతి లభించింది.

మధ్య ఆసియా ఫిల్ము నిర్మాతలు కె. యర్మతోవు, బి. కిమ్యాగరోవు, ఎమ్. లెగాలిన్‌లు, నటీనటకులు ఎల్, సరింసకోవ, ఆర్. పీరుముఖమేదోవు, ఎం. అరిపోల్, డి. కాసిమొవులు సోవియటు యూనియన్‌లోనూ విదేశాలలోనూ సుప్రసిద్ధులు. మధ్య ఆసియా రిపబ్లిక్కులలోని ప్రతిభావంతులైన యువతీయువకులు, ముఖ్యముగా మాస్కో సినిమటోగ్రఫీ యిన్‌స్టిట్యూటుకు చెందిన విద్యార్థులూ పట్టభద్రులూ చలన చిత్రకళనే తమ జీవనోపాధిగా ఎన్నుకున్నారు.

యువతీయువకుల జీవితాన్ని ప్రతిబింబించే "యువహృదయం" చిత్రాన్నీ సామ్రాజ్యవాదానికి ప్రతికూలముగా జరుగుతూన్న పోరాటాన్ని చిత్రించే "విమానాలు భూమిమీదికి దిగలేదు" అనే చిత్రాన్నీ, కొరకుం ఎడారిలో పైపులైను నిర్మాణంచేస్తున్న నిష్ణాతుల కార్మికులను చిత్రించే "ధనాగారం" చిత్రాన్నీ ప్రస్తుతంఉజుబెకుస్టూడియో నిర్మిస్తోంది. సోవియటు అధికారాన్ని నెలకొల్పడానికి పోరాడుతున్న తుర్కుమెన్‌లను చిత్రిస్తూ వ్రాసిన వి.కెర్‌బాబయెవు నవల" కచ్చితమైన అడుగు"ను అదే శీర్షికతో నిర్మిస్తోన్న చిత్రాన్నీ; ఎడారిలో పంట కాలవల నిర్మాణాన్ని చూపే "దాహం తీరుతోంది"అనే చిత్రాన్నీ తుర్కుమెన్ ఫిల్ముస్టూడియోవారు త్వరలో విడుదల చేయబోతున్నారు.

మహిళాప్రపంచం

జర్మనీలో స్త్రీస్వాతంత్ర్య ఉద్యమ నిర్మాత

జర్మనీచరిత్రలో శ్రీమతి మేరీఎలిజబెత్ లాడర్స్ పి హెచ్.డి.సువర్ణకాన్నే ప్రారంభించింది. సాంఘిక, రాజకీయ రంగాల్లో హక్కులనేవి లేకుండా, మ్రగ్గుతున్న స్త్రీజాతిలో చైతన్యాన్ని కల్గించి, ఉద్యమాన్ని నడపటమే గాకుండా, ఎన్నో క్లిష్ట సమస్యలను నిర్భీతితో ఎదుర్కొని, స్త్రీకి పురుషునితో బాటు సమాన హక్కులనుసాధించిందామె. పంతొమ్మిది వందల అరవై ఒకటిలో విశ్రాంతి కోసమని ఆమె పార్లమెంట్ నుండి వైదొలగింది. నేడు తన జన్మస్థానమైన బెర్లిన్‌లో నివసిస్తూ, నగర రాజకీయాల్లో పాల్గొంటున్నది. ఇటీవలే ఆమె ఎనభై ఐదవ జన్మదినోత్సవం చేసుకుంది.

జర్మనీలో శ్రీమతి మేరీ ఎలిజబెత్ లాడర్స్ పి హెచ్. డి. పేరు విననివారు వుండరు. మహిళోద్యమానికి నాందీ ప్రస్తావన గావించిన మహిళామణిగా స్త్రీ హక్కుల కోసం పోరాడి సాధించిన నారీరత్నంగా, రాజకీయ రంగంలో సాటిలేనిమేటి విదుషిగా, మహిళాలోకానికే ఆదర్శనారిగా, మార్గదర్శిగా, ఆమె ఒక్క జర్మనీలోనే కాదు, యావత్ ప్రపంచానికే సుపరిచితురాలే. ఆమెకు ముందు జర్మన్ రాజకీయరంగంలో స్త్రీ లెవ్వరూ

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

కొత్తగూడెం థర్మల్ స్కీమ్

టెండర్ నోటీస్

33/SE/KTS తేది: 7-9-1968

దిగువ నుదాహరించిన పనికి సూపరింటెండింగ్ ఇంజనీర్ కొత్తగూడెం థర్మల్ స్కీము, కొత్తగూడెం ఖమ్మం జిల్లాచే 4-10-1968 సా॥ 3-0 గం॥ వారి కార్యాలయానికి అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు.

పని పేరు	టెండర్ సెట్ ఖరీదు	డిపాజిట్ పైకం	పనిపూర్తి చేయవలసిన గడువు
1. కొత్తగూడెంతాలూకా పాల్వంచ వద్ద 3 ఇన్లైన్ క్వార్టర్ల 9 బ్లాకుల నిర్మాణ.	10-20	7,000	6 నెలలు
2. కొత్తగూడెంతాలూకా పాల్వంచ వద్ద 2 ఎఫ్ టైప్ క్వార్టర్ల 20 బ్లాకుల నిర్మాణం.	10-20	18,000	6 నెలలు
3. కొత్తగూడెంతాలూకా పాల్వంచ వద్ద ఎస్.ఇ. క్వార్టర్ 1 నిర్మాణం.	5-10	1,000	5 నెలలు
4. కొత్తగూడెంతాలూకా పాల్వంచ వద్ద కన్సల్టెంట్స్ క్వార్టర్ 1 నిర్మాణం.	5-10	1,250	6 నెలలు
5 కొత్తగూడెంతాలూకా పాల్వంచ వద్ద (ప్రతిది 10 నెంబర్లు) 'డాన్' టైప్ బ్లాక్స్ 8 నిర్మాణం.	5-10	8,000	6 నెలలు

(2) కంటాక్టు స్వరూప — లంపసం.

(3) వివరణాత్మకమైన స్పెసిఫికేషన్లు టెండర్ ఫారమును సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, కొత్తగూడెం థర్మల్ స్కీమ్ కొత్తగూడెం నుండి 20-9-68 నుండి 3-10-68 మధ్యన పని రోజులలో ఆఫీసు వేళల యందు పొందవచ్చును.

(4) టెండరుదారు పైన కోరబడిన ధరావతు పైకమును కొత్తగూడెంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పైన సూపరింటెండింగ్ ఇంజనీర్ కొత్తగూడెం థర్మల్ స్కీమ్ పేర వారిది ఏ మామూలు బ్యాంకులోనైన చెల్లించి క్రాస్డుడిమాండ్ డ్రాఫ్టును పొంది అట్టి దానిని టెండరుతో జతపరుచవలెను.

(5) టెండర్లు 4-10-68 సా॥ 4-0 గం॥ దిగువ సంతకం చేసినవారు కాని లేక వారిచే నియమింపబడినవారిచే కాని హాజరయిన టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

(సం.) సి. రామచంద్రరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్,
కొత్తగూడెం థర్మల్ స్కీమ్.

11 వ వారం

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచి రోజులు వస్తాయి

రీగల్-ఖైరతాబాద్ రాహత్-ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

2వ వారం భారత్-మహబూబ్ నగర్

నేటినుండి ప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

10 వ వారం

వసంత్ జోగ్లేకర్స్:

ఆజ్ ఔర్ కల్

సంగీతం: రవి. పాటలు: సహీర్.

తా॥ అశోక్‌కుమార్, సునిల్‌దత్, నందా, తనూజా, సుదేశ్‌కుమార్, ఆగా, ఘుమల్.

దిల్ షాద్-హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

—దిల్షాద్ విడుదల.

8 వ సంయుక్త వారం

రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30



హైదరాబాద్-ఎ

శనివారం సెప్టెంబరు 14

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె-వా 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 బృందగానము, 7-45 దేశభక్తి పాటలు (హిందీ) 8 00ఆం-వా, 8-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1-30 లలిత సంగీత: కె. మల్లికార్జునరావు 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

3-30 బాలానందము పిల్లల కార్యక్రమము 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20నవరస ఉర్దూలో కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ప్రసంగం (హిందీ), బన్‌కత్‌లాల్ ఉర్దూ 7-25, క్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-45 ప్లయింగ్ క్లబ్ రూపకమురచన: విసహజానందం 8-00 ప్రసంగము, (ఉర్దూ) 8-10 విరామ సంగీతము. 8-15 డి. విశ్వనాథరెడ్డి ప్రసంగం, 8-25 విరామ సంగీతం, 8-30 ఢిల్లీ నుండి ప్రసంగం, 8-40 విరామ సంగీతము 8-45 పరిచయప్రతము 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము. ఎ. కానన్ (ఢిల్లీ నుండి రిలే) 11-10 ఆం-వా, 11-05 వాతావరణసూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసై)

42.02 మీ (7140 కిలో సై)

మ॥ 1.00 వాతావరణ సూచన, ఎస్. ఎల్ ఎస్. శాస్త్రి వయొలిన్, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగం (విజయవాడనుండి రిలే), 8 00రాగ లక్షణం బౌళి, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతము, 11-05 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు 8-30 మదురమణిఅయ్యర్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే), 1-00 రేడియోకళాశాల కదంబ కార్యక్రమము, 1-30 భారతదేశం-చైనాభూతము, 1-40హిం-వా, 1-50తె-వా, 2-00 వాతావరణ సూచన, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 వివేకానందుని తాత్త్విక జాతీయ దృష్టి ప్రసంగము, క్రొవ్విడి లింగరాజు, 7-40 విరామ సంగీతం, 7-45 ప్లయింగ్ క్లబ్ రూపకం (హైద్రాబాదునుండి రిలే), 8-00ఫిల్మ్‌సంగీతము, 8-15 ఉభయకుశలోపరి - క్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 ఢిల్లీ నుండి రిలే), 8-40 లలిత సంగీతము. 8 55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 పల్లెపాటలు అఖిలభారత కార్యక్రమం ఎ.కానన్ (ఢిల్లీ నుండి రిలే), 11-00 ఆం-వా, 11-05వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

న్యూయార్క్‌కు శ్రీమతి పండిత్ రాక

న్యూయార్కు, సెప్టెం 12

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశానికి భారత ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న లండన్ నుండి ఇక్కడికి వచ్చారు. పదిసంవత్సరాల తర్వాత తాము న్యూయార్కుకు రావడానికి సంతోషిస్తున్నామన్నారు. 1954లో శ్రీమతి పండిట్ జనరల్ అసెంబ్లీ అధ్యక్షులుగా ఎన్నికయినారు.

శ్రీమతి పండిట్ న్యూయార్కుకు వస్తూ, లాగోస్, అక్రాలకు వెళ్ళారు. నైజీరియా, ఘనాప్రభుత్వాలతో వీరు జనరల్ అసెంబ్లీలో చర్చకువచ్చే సమస్యల గూర్చి మాట్లాడారు.

సమితి భారత ప్రతినిధివర్గానికి శ్రీమతి పండిట్ ఇప్పటి వరకు ఆరు తడవల నాయకత్వం వహించారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు సోవియట్ యంత్ర సామగ్రి

ధరల నిర్ణయానికి త్వరలో రష్యన్ నిపుణుల రాక

న్యూఢిల్లీ, సెప్టెం 12

మూడవ ప్రణాళికా కాలములో భారత దేశంలో పర్వతమ ధర్మల్ విద్యుత్ కేంద్రాలకై దిగుమతి చేసుకునే సోవియట్ యంత్ర సామగ్రికి ధరల నిర్ణయించేందుకు రష్యన్ నిపుణుల టీము త్వరలో ఢిల్లీకి రాగలదు

సోవియట్ యూనియన్‌తో సాంకేతిక సంబంధమైన ప్రతిపాదనలు ఈ వరకే పూర్తి అయినాయని భారత దేశానికి పంపబడు యంత్ర సామగ్రి ఇప్పుడు రష్యాలో ఉత్పత్తి అవుతున్నదని భగవత్ఝా ఆజాద్ తదితరులు వేసిన ప్రశ్నకు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డా॥ కె. ఎల్. రావు సమాధానమిచ్చారు.

వైవెలి ప్రాజెక్టు (ప్రథమ దశ) కోర్బా, సత్రాటు ధర్మల్ స్టేషన్‌లు భాక్రా కుడి కాలువ, మెట్టూరు ట్యూనల్, హిరాకుడ్ ప్రాజెక్టు విద్యుచ్ఛక్తి పథకాలకు ఈ యంత్ర సామగ్రి రష్యా నుండి దిగుమతి చేసుకొన బడుతున్నది. మూడవ ప్రణాళికలో 150 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల కేంద్రాలు ఏర్పరచబడుతవి మరో వంద మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు నాల్గవ ప్రణాళికలో చేపట్టబడుతవి.

విదేశాలలో భారతీయులచే పరిశ్రమలస్థాపన

ఏడు పారిశ్రామిక సంస్థలకు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఇప్పటి వరకు ఏడు భారతీయపారిశ్రామిక సంస్థలకు విదేశాలలో పరిశ్రమలఏర్పరచడానికి అనుమతిచ్చింది. ఇవి రు. 99 లక్షల మేరకు విదేశాలలో పెట్టుబడులు పెట్టాయి.

నేడు లోకసభలో ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరిసిన్హా, సి.కె. వాసుదేవన్ నాయర్ తదితరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పై సమాచారాన్నిచ్చారు. సిలోన్‌లో ఒకకుట్టు మిషన్ల ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతిచ్చిది. విదేశాలలో పరిశ్రమల స్థాపనకయి పెట్టబడే భారత పెట్టుబడులు ఇప్పుచేయబడకుండా తగు జాగ్రత్తలు తీసుకోబడినవా అన్న ప్రశ్నకు శ్రీమతి సిన్హా అవునని సమాధానమిచ్చారు.

మనదేశంలోనే పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులు అవసరముండగా విదేశాలలో పరిశ్రమల స్థాపనకు అనుమతివ్వడంన్యాయమేనా అని ప్రశ్నించగా యంత్రసామాగ్రి సాంకేతిక నిపుణుల రూపంలోనే ఈ సహాయం ఇవ్వబడుతున్నదిగాని ద్రవ్యరూపంలో కాదని తెలిపారు. భారతదేశం అభివృద్ధి లోపదేశాలకు శక్తివంచనలేకుండా తోడ్పడుతున్నదన్నారు.

సదాశివపేట చేనేత సహకార సంఘ ఎన్నికలు

సదాశివపేట, సెప్టెం 12

చేనేత సహకార సంఘం సదాశివపేట ఈ నెల 2 వ తేదీన హైదరాబాద చేనేత సహకార సంఘాధ్యక్షులగు శ్రీ విఠల్ రావు అధ్వర్యములో సమావేశము జరుపబడెను. ఈ దిగువ వారు కార్యనిర్వాహక వర్గమునకు ఎన్నుకోబడ్డారు:

అధ్యక్షులు: శ్రీ చింత అంతయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ గున్నలరామయ్య, కార్యదర్శి: శ్రీ హనుమయ్య, కోశాధికారి: శ్రీ శివులువరిశివులింగం.

సభ్యులుగా: శ్రీ మినుపురి నారాయణ, గదిల అనమయ్య, శివురాంబుచ్చిరాంలు, ఎన్నంలక్ష్మయ్య, కోతగడి బుచ్చయ్య, కోతగడి రామయ్య, అత్తెలి మాణయ్య, జానగాని ఎ.కయ్య, సి. రామయ్య, గంజి నారాయణ.

చమురు రవాణాకు పర్మిట్లు

న్యూఢిల్లీ, సెప్టెం 12

చమురు నౌకలకు, పెట్రోలియం, తైలాలు, కరెనతైలాల రవాణాకుగాను ప్రత్యేకంగా తయారు చేయబడిన యితర శకటాలకు, 200 మైళ్ళు మించకుండా వున్న దూరానికి, రిగ్యులరు పర్మిట్లను యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలకు అంతర్ రాష్ట్రరవాణా సంఘం సలహా యిచ్చిందని రవాణా మంత్రిత్వశాఖ ఈ రోజున జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

ఆ ప్రకటనలో యిలా యిలా ఉంది: మోటారు శకటాల సుంకం విషయంలో కష్టాలు ఏమీ యెదురు కాకుండా వుండటానికని, శకటము ప్రయాణం ఆరంభించే స్థలం, అది చేరుకునే ప్రదేశం ఈ రెటి విషయంలోను సమఘాయిదా పద్ధతిన పర్మిట్లుయివ్వాలని గూడా ఈ సంఘం సూచించింది.

ఈ క్రింద వివరించిన మార్గాలలో పబ్లిక్ కారియర్లకు మొత్తం 162 రిగ్యులర్ పర్మిట్లను యివ్వటము న్యాయమని ఈ సంఘం నిర్ణయించింది. గౌహతి-కలకత్తా; ఇచ్ఛాపుర-కలకత్తా; కాన్పూర్-పాట్నా; నాగపూర్-పాట్నా; ఢిల్లీ-పాట్నా; అమృత్‌సర్-బొంబాయి; బరోడా-ఢిల్లీ; మద్రాస్-బొంబాయి; అహ్మదాబాద్-ఢిల్లీ.

ఆహార విధానానికి వ్యతిరేకంగా 300 మంది నిరసన

కలకత్తా, సెప్టెం 12

ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానానికి వ్యతిరేకంగానూ, ఆహార పదార్థాలను చౌకధరలో విక్రయించాలని కోరుతూ దాదాపు 300 మంది ప్రదర్శకులు సాగార్ ద్వీపంలో (24 పరగణాలు గల జిల్లా) బ్లాకు డెవలెప్‌మెంట్ ఆఫీసును చుట్టుముట్టారు. ఈ ప్రదర్శకుల పి.ఎస్.పి. నాయకత్వం వహిస్తున్నది. ఈ ప్రదర్శకులు అందరు ఆఫీసుముందు తిష్టవేసుకొని కూర్చున్నారు. అక్కడినుంచి వెళ్ళిపోవడానికి నిరాకరించారు. వారిలో 58మందిని పోలీసులు అరెస్టు చేశారు.

దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వం

డిన్‌దియమ్ సోదరుని తొలగించాలని యు.ఎస్. సలహా

వాషింగ్‌టన్, సెప్టెం 12

దక్షిణ వియత్‌నామ్ అధ్యక్షుడు డిన్‌దియమ్‌ను ఆతని తమ్ముని ప్రభుత్వము నుండి తొలగించవలసినదిగా యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వం సలహా ఇచ్చిందని ఇక్కడ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. దక్షిణ వియత్‌నామ్‌కు ఇచ్చే ఆర్థికసహాయాన్ని తగ్గించాలన్న అభిప్రాయం యునైటెడ్ స్టేట్సు కాంగ్రెసులో బలపడుతున్నది. ఈతన్ని అధికారం నుండి తొలగించిన కమ్యూనిస్టు గెరిల్లాల అణచడానికి అనుకూలవాతావరణం ఏర్పడటమే కాక యు.ఎస్- దక్షిణవియత్‌నామ్ సంబంధాలు బాగుపడగలవని భావించబడుతున్నది.

పార్లమెంటు ముందు కమ్యూనిస్టుల ప్రదర్శన:

కార్మికవర్గాలు వ్యతిరేకించాలని ప్రెడ్ యూనియను కాంగ్రెసు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెం 12

సెప్టెంబరు 18నాడు భారతకమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు భవనంముందు జరుపడానికి సంకల్పించిన ప్రదర్శనపై ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వ్యాఖ్యానిస్తూ ఉత్పత్తిని పెంచాలన్న ప్రజల దేశభక్తిపూరితమైన కర్తవ్యం నుండి వైదొలగించ చేయడానికిగాను, అధికధరలు,పన్నుల పెంపుదల అనుపేరుతో బుద్ధిపూర్వకంగా ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నది.

అధికోత్పత్తి చేయాలనీ, క్రమశిక్షణాయుతంగడుండాలనీ, దేశశ్రేయస్సు దృష్ట్యా, ఈ కమ్యూనిస్టు ప్రదర్శనను కార్మిక వర్గాలు బహిష్కరించాలని ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.

రాకెట్ కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, సెప్టెం 12

భారత సైన్యానికి చెందిన ఒకానొక రెజిమెంటు మేడ్‌చల్ తాలూకా పామీర్‌పేట రేంజిలలో రాకెట్టు కాల్పుల అభ్యాసం చేస్తుంది. ఈ అభ్యాసం సెప్టెంబరు 18 వ తేదీ ఉదయం 8 గంటలనుండి సాయంకాలం 4 గంటలవరకు జరుగుతుంది.

కాల్పుల సమయంలో పశువులు గాని, మనుష్యులుగాని ప్రమాదస్థలంలో వుండరాదు. ఆ స్థలంలోనికి ప్రవేశించరాదు. ఈ రేంజిలలో సైనికులు ఉపయోగించిన వస్తువులను ముట్టుకొనుటగాని, ఉపయోగించుటగాని చేయరాదు. పేలని తూటాలను తాకరాదు, వాటి సమీపానికి పోరాదు. పేలని తూటాలు కనిపించినప్పుడు ఆ విషయాన్ని వెంటనే గ్రామోద్యోగులకు తెలియజేసినచో, వారు వారికి సంబంధించిన పోలీసు స్టేషనుకు యీ విషయాన్ని తెలియజేస్తారు. పేలని తూటాలు చాలా ప్రమాదకరమైనవి. వాటిని ఏ మాత్రం కదిసినా ప్రాణాపాయం కలుగవచ్చు.

ఈ అభ్యాసాలవల్ల ఎవరికైనా, లేక ఎవరి ఆస్తులకైనా నష్టం కలిగినచో, అట్టివారు కాల్పుల అభ్యాసం జరుపుతున్న సైనికాధికారి వెంటవుండడానికి డిప్యూటు చేయబడిన రెవెన్యూ అధికారికి నష్టపరిహారాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకోవాలి. అట్టి దరఖాస్తులు, నష్టం వాటిల్లిన వారంరోజులలో అందజేయవలసి వుంటుంది. ఆ తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

సరిహద్దు గ్రామాలు: 1. ఉప్పరపల్లి, 2. బొమ్మరాసుపేట, 3. పొన్నల్, 4. కేశవపూరు, 5. అంకిరెడ్డిపల్లి, 6. గండి నరసంపల్లి.

కరీంనగర్ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటి సిబ్బంది సమావేశము

కరీంనగరు, సెప్టెం 12

ఈ నెల 4వ తేదీ మధ్యాహ్నము 1 గంటనుండి సాయంత్రం 7గంటలకు చైర్మన్ శ్రీ బి. వెంకటరామారావు అధ్యక్షతన కరీంనగరం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటి సిబ్బందిసమావేశము జరిగింది. కార్యదర్శి శ్రీ కె. దామోదర్ రావు జిల్లా గ్రంథాలయ ఉద్యమ పరిస్థితులను వివరించారు. శ్రీ బి. వెంకటరామారావు మాట్లాడుచు ప్రతిగ్రామాని కొక గ్రంథాలయమైనా స్థాపించుట అవసరమనియు, గ్రంథాలయకార్యకర్తలుతమకర్తవ్యములను బాధ్యతలను, సక్రమంగా నిర్వహించుచు ఉద్యమమును, వ్యాప్తిచేస్తూ ప్రజల భావానుసారము మెలగవలెననిఅనారు

జిల్లాలోని వివిధ గ్రంథాలయముల నుండి వచ్చిన కార్యకర్తలు, చర్చలలో పాల్గొని సాధక బాధకాలను తెలుపుచు నిర్మాణాత్మక సూచనలిచ్చారు. శ్రీ భగవంతరావు, పి. నారాయణరావు, ప్రభాకర్, మనోహర్ రావు, బి. విజయమౌళి, గోపయ్య, హన్మంతరావు, సి.నర్సయ్య, విఠల్, రాజన్నగారలు ఈసమావేశమునకుహాజరైనారు.

ముఖ్యమంత్రి డా॥ ఎన్. సంజీవ రెడ్డి సెప్టెంబరు 14 వ తేదీన విమానంలో ఢిల్లీ వెళ్తారు. వారు అక్కడ 15, 16 తేదీలలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రుల, మంచినీటి సరఫరా బోర్డు సమావేశంలో పాల్గొంటారు. తిరిగి వారు సెప్టెంబరు 18 వ తేదీన హైదరాబాదు చేరుకుంటారు.

పెద్ద రేవుల అభివృద్ధికి విదేశీ మారక ద్రవ్యం

న్యూఢిల్లీ, సెప్టెం 12

తృతీయప్రణాళికాకాలంలో పెద్ద తరహా రేవుల అభివృద్ధికి మొత్తం సుమారు రూ. 56.35 కోట్ల విలువమేరకు విదేశీమారక ద్రవ్యం అవసరం అయ్యింది. విదేశీ సహాయం రూపేణా రూ. 33.48కోట్ల మొత్తం సంపాదించడం జరిగింది. ఇందులో రూ. 2230 లక్షలు ప్రపంచ బ్యాంకు అప్పులక్రింద, అంతర్జాతీయ అభివృద్ధిసంఘం అప్పుక్రింద రూ. 714 లక్షలు, పశ్చిమ జర్మనీ అప్పు క్రింద రూ. 4 లక్షలు జపాన్ అప్పు క్రింద రూ. 4 లక్షలు సాంకేతిక సహకార సంఘం సహాయం క్రింద రూ. 231 లక్షలు బ్రిటన్ అప్పు క్రింద రూ. 14 లక్షలు, యుగోస్లావియా అప్పు క్రింద రూ 40లక్షలు,డచ్ వాణిజ్యఅప్పుక్రింద రూ.90 లక్షలు సేకరించడముజరిగింది.

ఇతే కాకుండా భారత ప్రభుత్వ స్వేచ్ఛావనరుల నుంచి రూ. 157 కోట్లు ఈ రేవుల అభివృద్ధి నిమిత్తము అందచేయడం జరిగింది.

మద్రాసు రేవుఅభివృద్ధికి రూ. 137 లక్షల మేరకు ప్రపంచ బ్యాంకు నుంచి ధన సహాయం సంపాదించే నిమిత్తము, విశాఖపట్నం రేవు అభివృద్ధికి రూ. 13.14 లక్షల మేరకు యుగోస్లావియా నుంచి ఋణ సహాయం సంపాదించే నిమిత్తం సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఈ విషయాలు లోకసభలో శ్రీ హెడా అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగాసమాధానంఇస్తూ కేంద్రప్రభుత్వ రవాణా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహద్దూర్ తెలియ చేశారు.

19 వ వారం

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, సుహామూద్, సుధాఖోటె, ఓంప్రకాష్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేడు సా॥ 2-30 గం. గొప్ప విడుదల

హృదయంలోనే నివాసమేర్పరచుకున్న మహాలక్ష్మికే అసూయ కలిగించిన చెంచులక్ష్మి - నరసింహుల పురాణ ప్రణయ లీల.

చెంచులక్ష్మి

(తెలుగు)

దర్శకత్వం. బి. ఎ. సుబ్బారావు. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా: నాగేశ్వరరావు, అంజలీదేవి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

కమల్ టాకీస్

హైదరాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30

నేడు సా॥ 3-30 కు గొప్ప విడుదల

హృదయవిదారక సంఘర్షణలతో సన్నివేశాలను సమ్మోహనపరచే సంగీతంతో శాశ్వతప్రేమను చవిచూపిన ఉత్తమ చిత్రం

గురుదత్స్ రజతోత్సవ చిత్రం

చౌధ్వీ కా చాంద్

(పూర్తి నిడివి రంగుల చిత్రం)

దర్శకత్వం: ఎమ్. సాదిక్ సంగీతం: రవి పాటలు: షకీల్

తా: వహీదా రెహమాన్, గురుదత్, రెహమాన్, మినోముంతాజ్, జానీవాకర్.

ప్యాలెస్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

నేడు 2-30 కు మ్యాట్నీతో ప్రారంభం

ప్యారడైజ్ -సికిందరాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-30, 9-30.

భాస్కర్ ప్రొడక్షన్సు చిత్రం:

* బ్రతుకు తెరువు *

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా॥ శ్రీరంజని, సావిత్రి, సూర్యకాంతం, హేమలత, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, వెంకట్.

దర్శకత్వం: రామకృష్ణ. సంగీతం: ఘంటసాల.

—నాడి విడుదల

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సమర్పించు

"కురుక్షేత్రం"

నటీనటులు : పీసపాటి, పులిపాటి, అద్దంకి, మైనేపల్లి, సత్యవతి, కృష్ణవేణి.

రవీంద్రభారతి- హైదరాబాద్

13-9-63 శుక్రవారం రాత్రి 9-0 గం॥

రేట్లు: రు. 10-00, 5-00, 2-50, 1-00.

టిక్కెట్లు-లోగికే ప్రదేశములు :-

72284 ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం } సికింద్రాబాద్
72658 కింగ్స్‌వే స్టోర్స్ }
33672 రవీంద్రభారతి- హైదరాబాద్.

నాటకం అయిపోయిన తరువాత టాంక్‌బండ్ ద్వారా మరియు చిక్కడిపల్లి ద్వారా సికింద్రాబాద్‌కు బస్సుల ఏర్పాటు గలదు.

నేడు మధ్యాహ్నం 12-00 కు గొప్ప విడుదల

నిజాన్నే మాట్లాడుటకు నిశ్చయించుకొన్న మోసగాని వినోదాత్మకమైన గాథా చిత్రం

సుభాష్ దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

★ అందాలరాణి సైరాబాను, లలితాపావర్, నిరంజన్‌శర్మ, మోహన్‌ఛోటి, రషీద్‌ఖాన్, టున్‌టున్, ప్రాణ్.

దర్శకత్వం : సంగీతం : పాటలు:
మన్‌మోహన్ దేశాయ్. కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ. రాజేంద్రకృష్ణ.

అశోక్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు : 12-0, 3-15, 6-30, 9-30.

అశోక్‌లో నేటి నుండి ఉ॥ 10-0 గం. నుండి 12-00 గం॥ వరకు మినర్వాలో ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్

మరియు రీగల్ టాకీస్ - బొరంగాబాద్.

—రమేశ్ ఫిల్మ్స్ విడుదల

దీపక్: హైదరాబాద్ • అంజలి: సికింద్రాబాద్
మరియు రంధ్రాలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

దీపాలు వెలిగె - పరదాలు తొలిగె
ప్రియురాలు పిలిచె రావోయి!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

పునర్జన్మ

నవయుగ

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

Edited printed published by N. Narotham Reddy M. A. for the Golkonda publications Ltd at golkonda printning press Hyderabad A. p

జోగిపేట పురపాలక సంఘం ఆక్ట్రాయి పన్నులలో సవరణలు

[గోలకొండ పత్రిక విలేఖరి]

జోగిపేట, సెప్టెం 12

జోగిపేట పురపాలకసంఘం యీ నెల2వ తేదీనజరిగిన ప్రత్యేకసమావేశమునకు మున్సిపాల్టీఅధ్యక్షులుశ్రీ కె. లింగారెడ్డి అధ్యక్షత వహించారు, ఈ ఆక్ట్రాయిపన్ను విధింపులో కొన్ని వస్తువులపై పన్ను తీసివేయుటకు శ్రీ సులగంటి చంద్రయ్య ప్రవేశపెట్టిన తీర్మానముపై చర్చ జరిగినది. తదుపరి సవరణ చేయబడినది.

పాలపై సవరణలు

ఈ పట్టణానికి ప్రతినిత్యము పరిసర గ్రామాల ప్రజలు కొద్దిగా పాలు తీసుకరావటము జరుగుచున్నది. ఇట్టి పాలపై గూడాఆక్ట్రాయిపన్నువిధించవలసినదని వారిబాధలుచెప్పవలసివిగావు. యిట్టి పరిస్థితిని పురస్కరించుకొని అయిదు లీటర్లు తక్కువతెచ్చిన వారికి యిట్టిపన్నువిధించుటకు ఏకగ్రీవముగా తీర్మానించబడినది.

నెత్తిపైన తెచ్చుకట్టెలమోపులుపట్టణానికి, పేదవారు తమతమజీవనోపాధి గురించి ప్రతినిత్యముతెచ్చి విక్రయము చేసుకొనువారు యీ పన్ను విధింపువల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అవుచున్నారు. యిట్టి పరిస్థితులను గమనించి నెత్తిపైన తెచ్చు కట్టెలకు పన్ను రద్దుపరుస్తూ తీర్మానించబడినది. యీ పట్టణానికి విద్యార్థులు, ప్రయాణీకులు రావటము హెచ్చు. కావున యిట్టిపరిస్థితి దృష్ట్యా విద్యార్థులకు, ప్రయాణీకులకు బియ్యం. జొన్నలు, గోధుమలు, పప్పు, అన్ని విధముల పప్పులపై పన్ను 5 కిలోలవరకు రద్దు చేయుటకు ఏకగ్రీవముగా తీర్మానించబడినది. మరియు ప్రస్తుతం రెండు చుంగి కార్యాలయములు ఉన్నాయి. పన్నువసూళ్ళలో తీవ్ర ఇబ్బంది జరుగుచున్నది. కావున అదనముగా మరో మూడు కార్యాలయములు (నాకాలు) స్థాపనకు తీర్మానించుచూ యిట్టి సిబ్బందికి యితర ఖర్చుల గురించి 20110 రూపాయల వివరముల పట్టికను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రవేశపెట్టగా కమిటివారు పరిశీలించి తీర్మానించి ప్రభుత్వమును కోరనయినది.

కల్లుపైన పన్నును హెచ్చించాలని ప్రభుత్వం ఆదేశించినశాసనముదృష్ట్యా సారా, స్పిరిట్‌తో సమానమని ప్రస్తుతం పన్ను యెక్కువ చేయటము జాగుండదని చర్చ జరిగిన తదనంతరం కల్లుపైన నేటి వరకు విధించిన ప్రకారమే పన్ను వసూలు చేయవలయ నని తీర్మానించనయినది.

కోరుట్ల గ్రంథాలయ భవన నిర్మాణం

సలహా సంఘాధ్యక్షులుగా శ్రీ యసంతరావు ఎన్నిక

కరీంనగర్, సెప్టెం 12

ఆగస్టు 31వ తేదిన కోరుట్ల (కరీంనగరజిల్లా) శాఖ గ్రంథాలయములో శ్రీ బి. వెంకటరామారావు (చైర్‌మెన్ జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటి) అధ్యక్షతన సలహా సంఘ సభ్యుల సమావేశం జరిగినది. కార్యదర్శి శ్రీ కె. దామోదర్‌రావు మాట్లాడుచూ సలహా సంఘం విధులు, నిబంధనలను గూర్చి వివరించారు. శ్రీ యసంతరావు సలహా సంఘ అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. ఈ సందర్భమున సర్వశ్రీ అంబళ్ళరాజారామ్ (పంచాయతీసమితి అధ్యక్షులు) నీలగంగారామ్ (మున్సిపల్ చైర్‌మెన్), దేవిఅత్మన్ ప్రభాకర్, డి. శంకరయ్య, జగన్మోహనరావు, వి. శంకర్ వైద్య, కాశీరామ్, మల్లేశంలు శాఖ గ్రంథాలయ అభివృద్ధి గురించి మాట్లాడినారు. భవననిర్మాణమున కై భూవసతి కలిగించుటకు తీర్మానము చేశారు. శ్రీ యసంతరావును శ్రీ వెంకట్రామారావు అభినందిస్తూ శాఖా గ్రంథాలయం అభివృద్ధిచెందునని తమ విశ్వాసమును ప్రకటించిరి. శ్రీ యసంతరావు మాట్లాడుతూ తమ శాయశక్తులా గ్రంథాలయ అభివృద్ధికయి కృషిచేయగలననీ ప్రకటించారు ఇంఛార్జి లైబ్రేరియన్ రాజయ్య కృతజ్ఞతలతో సమావేశం ముగిసినది.

పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ, సెప్టెం 12

నార్తర్న్ రైల్వేఉద్యోగుల సంఘ సభ్యులు దాదాపు 5వ దలమది నిర్బంధడిపాజిటు స్కీమును ఎత్తివేసి దానిస్థానే ప్రావిడెంట్ ఫండ్ రేట్ల పెంచాలని నేడు పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనల జరిపారు. పెరుగుతున్న ధరల నుండి తట్టుకోవడానికి ప్రభుత్వం కరువుభత్యాన్ని పెంచాలని గూడా వీరు కోరారు.

బుజలాపురం పంచాయతిలో పన్నుల వసూళ్లు పూర్తి

బుజలాపురం, సెప్టెం 12

1200 జనాభాగల బుజలాపురము గ్రామంలో 1959లో గ్రామపంచాయతి స్థాపించబడినది. సర్‌పంచ్ వి. రాంరెడ్డి ఉపసర్పంచు, యం. వెంకటరెడ్డి ఎన్నికయినారు. ఈ మధ్య ఏర్పాటుచేయబడినపన్నులఉద్యమంలో యీగ్రామపంచాయతి ఇంటిపన్నులు, వృత్తిపన్నులు, వ్యాపారము పన్నులు 1962-63వరకు నూటికి నూరుపాళ్ళు వసూళ్ళు చేయబడినవి. యీ గ్రామ పంచాయతి ఆధ్వర్యమున యీ క్రింది అభివృద్ధి కార్యక్రమములు నెరవేర్చబడినవి.

నాలుగు పబ్లిక్ మంచినీటి బావులు ఒక్కొక్కటి 2000రూపాయలు, అరవర్లాంగు రోడ్డు నిర్మాణమునకు రు.8000, గ్రామవీధుల పునర్‌నిర్మాణము రు. 170, వ్యవసాయ పనిముట్లు స్పేయర్ రు.250, పాఠశాల భవనములు రెండు రు. 190 మంజూరుచేయబడినవి.

దామెర విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

వరంగల్లు, సెప్టెం 12

దామెర విద్యార్థి సంఘ ప్రారంభోత్సవ సభకు శ్రీ యం. రాంచంద్రారెడ్డి అధ్యక్షత జరిగినది. శ్రీ పి. నరసింహారెడ్డి తమ ప్రారంభోపన్యాసములో విద్యార్థుల కర్తవ్యమును గురించి బోధించినారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగియుండి పాఠశాలకు పేరు తేవలయునని ఆయన ప్రస్తావించారు. శ్రీ బి. రాజయ్య తమఉపన్యాసంలో విద్యార్థి సంఘముయొక్క ముఖ్యఉద్దేశముల గురించిరును, ఆశయముల గురించియు చెప్పారు. విద్యార్థి సంఘము క్యాబినెట్ సభ్యులు ప్రమాణస్వీకారం చేసినారు.

ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల విధులను వివరించినారు. విద్యార్థుల ఎన్నికలు ప్రశాంత వాతావరణములో జరిగినందుకు ఉపాధ్యాయుల, మరియు విద్యార్థుల సహకారమే కారణమని చెప్పారు.

విద్యార్థిసంఘమునకు దిగువవారు ఎన్నికయినారు:

డి. కుమారస్వామి అధ్యక్షుడు, ఐ. సారంగము కార్యదర్శి, జి. మదుసూధనరెడ్డి క్రీడారంగ కార్యదర్శి యం. లక్ష్మి సాంస్కృతిక కార్యదర్శి

బీదల్ని పైకి తెచ్చే బాధ్యత పూర్తి సమాజానిది

ప్రజలలో ఏకత్వభావం పెంపొందాలని ఆచార్య వినోబాభావే సూచన

వారణాసి, సెప్టెం 12

గ్రామాల్లోని బీదవారు కార్మికులు ఇతర వర్గాల అభివృద్ధికి కేవలం ప్రభుత్వమే పూనుకోవాలని కోరక గ్రామ ప్రజలు ఈ వర్గాల సంక్షేమానికి పూనుకోవాలని ఆచార్య వినోబాభావే కోరారు.

భూదానయజ్ఞ అనుపత్రికలో వినోబాభావే వ్రాసిన వ్యాసంలో గ్రామస్థులలో ఏకత్వభావాన్ని కల్పించాలని ఇట్టిభావం ఏర్పడనంతవరకు గ్రామ సంక్షేమం గ్రామ ప్రజల జీవనస్థాయిని అభివృద్ధి పరచడం కష్టసాధ్యమేకాగలదన్నారు.

దేశంలో రెండు పంచవర్ష ప్రణాళికలు అమలు జరుపబడినవి. మూడవది అమలు జరుగుతున్నది. ఐనా సమాజంలోని అట్టడుగునఉన్నవారు బీద ప్రజల స్థితిలో మార్పులేదు. దీనికి కారణము ప్లానింగ్ విధానంలో గలలోపమే; మన పాలకులు ప్రణాళిక అమలు ద్వారా సంపదఅభివృద్ధి చెందుతున్నదని తలచారే కాని ఇది బీదవారికి గూడా అందుతుందో లేదో ఆలోచించలేదు. సమాజంలో ప్రతిష్ఠాయిలోధనిక, బీద తారతమ్యాలున్నాయి. ఉన్నవారే ఇంకా ధనికులౌతున్నారు గాని లేనివారికేమీలేదు.

కుటుంబంలో ఒక రోగిష్టికి చికిత్స చేసి ఆరోగ్యాన్ని పుంజుకునేలా చేయడం ఏవిధంగా ఆకుటుంబ సభ్యుల అందరి బాధ్యతతో అదే విధంగా సమాజంలోని బీదవర్గాల సంక్షేమానికి అంతా కృషి చేయాలి.

బంగారు కంట్రోలు ఉత్తర్వు

పార్లమెంటులో ఆర్థిక మంత్రి ప్రకటన చేసే అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెం 12

పథ్నాలుగు క్యారెట్ లకన్నా ఎక్కువ వన్నెగల బంగారు నగల ఉత్పత్తికి ప్రభుత్వం అనుమతిస్తుందా? అని ప్రకాశ్‌వీర్ శాస్త్రి (ఇం) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రస్తుతానికి తానేమీ చెప్పలేనన్నారు.

బంగారు కంట్రోలు విధానంగూర్చి ఈనెల 20వ తేదీలోగా తాము ఒక ప్రకటన చేయగలమని ఆర్థిక మంత్రి తెలిపారు.

శ్రీమతి రేణు చక్రవర్తి (కాం) వ్యక్తులు తమ వద్దగరిష్ఠ స్థాయిలో ఎంత బంగారాన్ని ఉంచుకోవచ్చునో ప్రభుత్వం నిర్ణయించగలదా? 22 వన్నె బంగారునగల ఉత్పత్తికి నగల తయారు చేసే వారికి అనుమతి ఇవ్వబడుతుందదా? అని ప్రశ్నించారు

ఆర్థిక మంత్రి తాము ఈ అంశాల ఆలోచిస్తామన్నారు. బంగారు కంట్రోలు ఉత్తర్వువల్ల స్వర్ణకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దూరం చేయడానికి తాము తగు చర్యలు తీసుకోగలమని ఆర్థికమంత్రి తెలిపారు స్వర్ణకారులకు తోడ్పడటానికి రాష్ట్రాలకు కేంద్రం ఇప్పటి వరకు రు 1.75 కోట్లు ఇచ్చిందన్నారు.

ఆర్. టి. సి. ఉత్పాదక శక్తిపై సర్వే

హైద్రాబాదు, సెప్టెం 12

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ కోర్కెపై నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ కార్పొరేషన్ ఉత్పాదక శక్తిపై సాధారణ సర్వేను జరుపగలదు.

ఈ సర్వే జరుపు నిర్గురు సభ్యుల బృందానికి కెన్నత్ సి జాస్పర్ నాయకత్వం వహించుతున్నారు. ఈ సర్వే మూడు నెలలలోగా పూర్తిఅవుతుంది.

వాణిజ్య సమాచారము

మెసర్స్ కల్వసూర్యనారాయ అండ్ కంపెనీ ఏజంటు

నెం. 41412 (42262)

హైదరాబాద్, సెప్టెం 12

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)

పాలాకులుబియ్యం	56-00	59-00
సుజ్జులు	57-00	64-00
19 నెంబర్లు	55-00	59-00
దొడ్డబియ్యం	53-00	55-00
బసంగి	53-00	55-00
నానకరాములు	55-00	65-00
బంగారు తీగెలు		
గొట్టెబియ్యం	48-00	50-00
24 నెంబర్లు	70-00	
ఎస్.కె.కె. బియ్యం		
కొత్తసాంబర్లు	65-00	76-00
పాతసాంబర్లు	67-00	78-00
కుసుమబియ్యం	60-00	61-00
పచ్చజొన్నలు	33-00	35 00
చట్టిజొన్నలు	29-00	37-00
తెల్లజొన్నలు	40-00	45-00
పసుపు	140-00	145-00
కందులుపెద్దవి	70-00	75-00
కందులుచిన్నవి	68-00	71-00
మినుములు	58-00	6-400
సెనగలు	45-00	50-00
పెసలు	34-00	48-00
ఉలవలు	27-00	27-50
జొన్నం	113-00	128-00
మిరపకాయలు	170-00	258-00
యెల్లిగడ్డ	80-00	85-00
చింతపండు	45-00	65-00
ఉల్లిగడ్డ	20-00	28-50
తెల్లనువ్వులు	80 00	100-00
ఆముదాలు	57-00	69-00
ధనియాలు	60-00	65-00
కుసుమలు	45-00	48-50
ఇలాతిపల్కు పెద్దది	113-00	118-00
ఇలాతిపల్కు సం॥1కి	85-00	88-00
బన్సిగోధుమలు	51-00	65-00
శర్‌బతిగో	51-00	57-00
కందిపప్పు పెద్దది	95-00	96-50
కందిపప్పు చిన్నది	87-00	89-00
సెనగపప్పు	56-00	61-00
మినుపపప్పు	85-00	89-00
పెసరపప్పు	58-00	60-00
పల్కు నూనె 10కిలో	19-75	20-00
కల్నిపిండి	26-00	26-50

చోళుల రేవుపట్నం

త్రవ్వకాల మూలముగా వెల్లడైన విశేషాలు

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఇండియా భూగర్భ శాస్త్ర సర్వే శాఖ తాలూకు దక్షిణమండల కార్యాలయంవారు ఇటీవల మద్రాసురాష్ట్రములో తంజావూరు జిల్లాలోని కావేరి పట్నంలో నిర్వహించిన త్రవ్వకాల మూలముగా చోళుల పరిపాలనా ప్రారంభకాలంలో రేవుల నిర్మాణ పద్ధతికి సంబంధించి పూర్వ తమిళ గ్రంథాలలోని సాక్ష్యాధారాలను బలపరిచే కొన్ని క్రొత్త విషయాలు తెలియవచ్చాయి. ఈ సర్వేశాఖ గతసంవత్సరం ప్రారంభించిన సర్వేలో కన్పించిన సూచన అనుబట్టి ఈ సంవత్సరం కావేరినదీ ముఖప్రాంతంలోనూ, పూర్వపురేవు ప్రాంతంలోనూ త్రవ్వకాలు జరిపారు. ఈ ప్రాంతం పూర్వం చోళుల రాజధానిగా ఉండేది.

"సంగం" కాలానికి చెందిన పట్టణ ప్పలై అనే తమిళ గ్రంథంలో తెల్ల ఉప్పును మార్పిడిగా సంపాదించిన ధాన్యం వేసుకొని వచ్చిన పడవలు ఈ రేవులో ఒడ్డున కర్రకొయ్యలకు కట్టివేసి నిలచి ఉండేవని వ్రాయబడి ఉన్నది. ప్రస్తుత త్రవ్వకాల మూలముగా ఇదుకు నిదర్శనాలు కన్పించాయి.

కావేరీ పట్టణానికి సమీప గ్రామం వనగిరిలో జరిగిన త్రవ్వకాలలో చోళ రాజులకాలం నాణాలు లభించాయి. వీటిపై ఒకవైపున నిలబడి ఉన్న పెద్ద పులి బొమ్మ, రెండోవైపున ఏనుగు బొమ్మ ముద్రింపబడి ఉన్నాయి.

ఈ త్రవ్వకాలలో దొరికిన మృత్పాత్రలమూలముగానూ వందలకొద్దీ దొరికిన విలువైన రాళ్ళమూలముగానూ భారతదేశ ఎగుమతి వ్యాపారాన్ని గురించి గ్రీకు రచయితలు, చరిత్రకారులు వ్రాసిన విషయాలు ధ్రువపడుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 14 కేంద్రములలో

వారం



నిర్మాత: ఎ. శంకరరెడ్డి దర్శకత్వం: సి. పుల్లయ్య & సి. యస్ రావ్ యమ్యూయా రిలీజ్

20-9-63 శుక్రవారం విడుదల

గగుర్పాటు కల్గించే ప్రణయసన్నివేశములు శ్రవణానందమైన పాటలు!

రావల్ ఫిల్మ్స్ :

దిల్ హి తో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సలిత్రాఛటర్జీ, లీలాచిట్నీస్, బాబులు పద్మిని, ప్రియదర్శిని ఆగ.

దర్శకత్వం:
పి. ఎల్. సంతోషి, అండ్ సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

ఒకే పర్యాయం: జమ్‌ఖుద్ హైదరాబాద్

నటరాజ్ సికింద్రాబాద్

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

ప్రేక్షకుల కోర్కెపై నేడు సా॥ 3-00 గం॥ విడుదల



జెమినీస్

నా పేరు యమరాజు

(కొత్త ప్రింటు)

శ్రీ అనిల్‌కుమార్, జీవారాయ్, దేవానంద్, ఆగ, సిప్పి.

దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్

సంగీతం: సి. రామ్‌చంద్ర

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30.